


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 12 సంచిక : 204 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం సోమవారం 30 మార్చి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :204 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM MON 30 MARCH 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## విసూత్న రీతిలో టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవం...

- మంగళగిరిలో ఘనంగా జరిగిన టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవం
- ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు
- నూతన పంథాలో వేడుకలు.. వేదికపైకి సామాన్య కార్యకర్తలు
- కార్యకర్తే పార్టీకి అధినేత అనే నినాదానికి పెద్దపీట వేసిన అధిష్టానం
- పార్టీ కోసం కష్టపడిన వారికి సముచిత స్థానం కల్పిస్తూ సభ నిర్వహణ





**పెన్ పవర్ డెస్క్:** తెలుగు దేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళగిరిలోని కేంద్ర కార్యాలయంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈసారి వినూత్న పంథాలో, కార్యకర్తలకే అగ్రతాంబూలం ఇస్తూ పార్టీ అధిష్టానం ఈ సభను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరై

- మిగతా2లో

# ఆ బాధ్యతను లోకేశ్ కు అప్పగిస్తున్నా

- టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవం
- మంగళగిరిలో ఘనంగా వేడుకలు
- కార్యకర్తలను దూరంగా పెట్టే నేతలను తాను దూరంగా పెడతానన్న చంద్రబాబు
- పార్టీ కోసం కష్టపడే వారికే ప్రజాప్రతినిధులుగా అవకాశం కల్పిస్తామని హామీ
- కష్టపడే వారిని గుర్తించే బాధ్యతను నారా లోకేశ్ కు అప్పగించిన సీఎం



**పెన్ పవర్ డెస్క్:** తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే పునాది అని, వారిని నిర్లక్ష్యం చేసే నాయకులను తాను ఉపేక్షించబోనని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. "కార్యకర్తలను దూరంగా ఉంచే నేతలను నేను దూరంగా ఉంచుతా. కార్యకర్తలను ఇబ్బంది పెట్టే నాయకులు మాకు అవసరం లేదు" అంటూ తీవ్ర స్వరంతో హెచ్చరికలు జారీ చేశారు. పార్టీ గుర్తుపై గెలిచి ఎమ్మెల్యేలు, మంత్రులు అయిన ప్రతి ఒక్కరూ ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని ఆయన హితవు పలికారు. టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన సభలో చంద్రబాబు ప్రసంగించారు. ఈసారి వినూత్నంగా వేదికపై కార్యకర్తలను కూర్చోబెట్టి, సీనియర్ నేతలు సభికుల్లో కూర్చోవడం ద్వారా 'కార్యకర్తే అధినేత' అనే నినాదానికి ఆచరణాత్మక రూపాన్ని ఇచ్చారు. ఎవరు బాగా పనిచేస్తే వారే ప్రజాప్రతినిధులు అవుతారు

భవిష్యత్తులో పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికే పదవులు వస్తాయని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. "రాబోయే రోజుల్లో డీలిమిటేషన్ ప్రక్రియ ద్వారా 50 శాతం సీట్లు పెరగనున్నాయి. 33 శాతం మహిళా రిజర్వేషన్లు అమలు కాబోతున్నాయి. పార్టీ కోసం ఎవరు బాగా పనిచేస్తే వారే ప్రజాప్రతినిధులవుతారు. క్రమశిక్షణతో పనిచేసి పార్టీని బలోపేతం చేయండి" అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలను, నేతలను గుర్తించే కీలక బాధ్యతను పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కు అప్పగిస్తున్నట్టు చంద్రబాబు ప్రకటించారు. టీడీపీ కార్యకర్తలు, నాయకులు వ్యక్తిగత ప్రవర్తన నుంచి ప్రతి అంశంలోనూ పార్టీ బ్రాండ్‌ను నిలిపేలా ఆదర్శంగా ఉండాలని సూచించారు.

**చరిత్ర, వర్తమానం, భవిష్యత్ టీడీపీదే**

తెలుగుదేశం పార్టీ ప్రస్థానాన్ని చంద్రబాబు గుర్తుచేశారు. "టీడీపీ ఆవిర్భావం నుంచి ప్రతి అడుగూ సంచలనమే, ప్రతి నిర్ణయమూ ప్రజాక్షేమమే. నాడు ఇందిరా గాంధీ ప్రభుత్వం ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని అప్రజాస్వామికంగా బర్తరఫ్ చేస్తే, ప్రజలే రోడ్లపైకి వచ్చి ఉద్యమించి తిరిగి అధికారాన్ని కట్టబెట్టారు. 40 ఏళ్ల క్రితం టీడీపీ తెచ్చిన రూ.2కే కిలో బియ్యం పథకమే నేటి జాతీయ ఆహార భద్రతా చట్టానికి స్ఫూర్తి. మహిళలకు ఆస్తి హక్కు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు వంటివి మనమే దేశానికి పరిచయం చేశాం.

- మిగతా2లో




## గల్ఫ్ ప్రాంతాన్ని సురక్షితంగా దాటిన రెండు భారత నౌకలు

- భారత్ తీరం వైపు వస్తున్న రెండు భారీ ఎల్పీజీ నౌకలు
- సుమారు 94,000 టన్నుల ఎల్పీజీతో ప్రయాణం
- గల్ఫ్ ప్రాంతంలో భారత నావికులు, నౌకలు క్షేమంగా ఉన్నారని కేంద్రం ప్రకటన
- ఇప్పటివరకు 942 మంది భారత నావికుల తరలింపు
- పరిస్థితిని పర్యవేక్షిస్తున్న డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్

- మిగతా2లో



## తమిళనాడు ఎన్నికలు: యూత్ కోసం విజయ్ స్పెషల్ అజెండా


- తమిళ యువత కోసం 10 సూత్రాల ఎజెండాను ప్రకటించిన నటుడు విజయ్
- అధికారంలోకి వస్తే అమలు చేస్తామని, ఇది తన గ్యారంటీ అని స్పష్టీకరణ
- డ్రగ్స్ రహిత తమిళనాడు, విద్య కోసం రూ.20 లక్షల వరకు పూచీకత్తు లేని రుణం
- ప్రభుత్వ ఉద్యోగాలకు వార్షిక క్యాలెండర్, నిరుద్యోగ యువతకు ఆర్థిక సాయం
- స్థానికులకే 75 శాతం ఉద్యోగాలు కల్పించే కంపెనీలకు ప్రోత్సాహకాలు

- మిగతా2లో

## కార్యకర్తలకు చంద్రబాబు, లోకేశ్ ఆత్మీయ విందు, ఘనసత్కారం...

- టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం
- సీనియర్ కార్యకర్తలకు నివాసంలో ఆత్మీయ విందు ఇచ్చిన చంద్రబాబు, లోకేశ్
- కార్యకర్తల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్న అధినేత
- పార్టీ కోసం చేసిన త్యాగాలు మరువలేనివన్న ముఖ్యమంత్రి
- కొత్త బట్టలు, శాలువాలతో కార్యకర్తలకు సత్కారం


- మిగతా2లో



## గల్ఫ్ దేశాలకు ప్రధాని మోదీ కృతజ్ఞతలు.. కష్టకాలంలో అండగా నిలిచాయని ప్రశంస

- పశ్చిమాసియా సంక్షోభంలో భారతీయులను ఆదుకున్న గల్ఫ్ దేశాలు
- విమాన సర్వీసులు నిలిచినప్పుడు తరలింపునకు ప్రత్యేక ఏర్పాట్లు
- బలమైన దౌత్య సంబంధాల వల్లే ఇది సాధ్యమైందన్న ప్రధాని మోదీ

- మిగతా2లో



## మంత్రి పొంగులేటిని బర్తరఫ్ చేయాలి... గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ నిరసన

- అక్రమ మైనింగ్ ఆరోపణలపై మంత్రి పొంగులేటిని తొలగించాలని బీఆర్ఎస్ డిమాండ్
- గన్ పార్క్ వద్ద ఎమ్మెల్యేలతో కలిసి కేటీఆర్, హరీశ్ రావు నిరసన
- రాఘవ కన్‌స్ట్రక్షన్స్ అక్రమాలపై సభా సంఘంతో విచారణకు పట్టు
- మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి కాపాడే ప్రయత్నం చేస్తున్నారని కేటీఆర్ ఆరోపణ
- ప్రభుత్వం స్పందించకుంటే గవర్నర్‌ను ఆశ్రయిస్తామని హెచ్చరిక




**పెన్ పవర్ డెస్క్:** తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై వచ్చిన అవినీతి, అక్రమ మైనింగ్ ఆరోపణల నేపథ్యంలో, ఆయనను వెంటనే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆదివారం నాడు అసెంబ్లీ సమీపంలోని గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన చేపట్టారు. అనంతరం ఈ అంశాన్ని శాసనసభలో కూడా ప్రస్తావించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, శాసనసభ ఉప నాయకుడు హరీశ్ రావు ఇతర ఎమ్మెల్యేలతో కలిసి ఈ నిరసనలో పాల్గొన్నారు. మంత్రి పొంగులేటి కుటుంబానికి

- మిగతా2లో



## ఈ ఎమోషనల్ డైలాగుల వల్ల అమరావతి రైతులకు న్యాయం జరగదు

- అమరావతి రైతులకు న్యాయం చేయాలంటూ విజయసాయిరెడ్డి ట్వీట్
- అమరావతి రైతులకు ప్లాట్లతో పాటు అదనపు పరిహారం ఇవ్వాలని డిమాండ్
- 11 ఏళ్లలో ఒక్కరైనా ఇల్లు కట్టుకోగలిగారా అని ప్రశ్న
- పేదలకు గతంలో ఇచ్చిన 50 వేల ఇళ్ల పట్టాలు పునరుద్ధరించాలని స్పష్టీకరణ
- భూములిచ్చిన వారికే న్యాయం జరగకుంటే రాజధాని ఎవరికని వ్యాఖ్య

**పెన్ పవర్ డెస్క్:** రాజధాని అమరావతి కోసం భూములు ఇచ్చిన రైతులకు న్యాయం చేయాలని రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసా యిరెడ్డి ఏపీలోని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు


- మిగతా2లో

## ఆకివీడు రామాలయ పునర్నిర్మాణంపై రఘురామ కీలక ప్రకటన

- ఆకివీడులోని పురాతన రామాలయం పునర్నిర్మాణం
- కృష్ణశిలతో నిర్మిస్తామని ప్రకటించిన రఘురామకృష్ణరాజు
- 8 శతాబ్దాలు చెక్కుచెదరకుండా నిర్మాణం ఉంటుందని వెల్లడి
- ప్రముఖ స్థపతి ఈమని శివనాగిరెడ్డి నేతృత్వంలో పనులు
- ఇటీవల ఇదే ఆలయం వద్ద రఘురామపై దాడి యత్నం

**పెన్ పవర్ డెస్క్:** ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు కీలక ప్రకటన చేశారు. పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడు పెదపేటలోని పురాతన రామాలయాన్ని పునర్నిర్మించనున్నట్లు తెలిపారు. ఇటీవల శ్రీరామనవమి రోజున తనపై దాడికి

- మిగతా2లో



## పాకిస్థాన్ ఇప్పుడు 'గౌరవనీయ మధ్యవర్తి'... ఇది కేంద్ర వైఫల్యమే



- పాకిస్థాన్ ఇప్పుడు 'గౌరవనీయ మధ్యవర్తి'... ఇది కేంద్ర వైఫల్యమే: జైరాం రమేశ్
- పాక్‌కు అమెరికా ఆమోదం.. మోదీ సర్కార్ విదేశాంగ వైఫల్యమేనన్న కాంగ్రెస్
- పాకిస్థాన్ 'మధ్యవర్తి'గా మారిందంటూ కేంద్రంపై జైరాం రమేశ్ విమర్శ
- కాంగ్రెస్ ఆరోపణలను తిప్పికొట్టిన బీజేపీ
- జైశంకర్ వ్యాఖ్యలకు మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ మద్దతు
- 'దళారీ' పదం చుట్టూ తిరుగుతున్న రాజకీయ వివాదం

- మిగతా2లో

## ఎడిటర్ వ్యూ

# కిమ్ టార్గెట్ అమెరికా

ఉత్తర కొరియా నేత కిమ్ జోంగ్ ఉన్ అమెరికాను లక్ష్యంగా చేసుకునే క్షిపణుల సామర్థ్యాన్ని స్వయంగా పరీక్షించారు. అధిక సామర్థ్యంతో పనిచేసే ఘన ఇంధన ఇంజిన్ భూమిపై చేసిన పరీక్షను స్వయంగా వీక్షించారు. ఇది దేశ వ్యూహాత్మక సైనిక సామర్థ్యాన్ని పెంచే కీలక అభివృద్ధి అని ఆయన ప్రశంసించినట్లు అధికార వార్తా సంస్థ కొరియన్ సెంట్రల్ న్యూస్ ఏజెన్సీ ఆదివారం వెల్లడించింది. ఈ పరీక్ష అమెరికా ప్రధాన భూభాగాన్ని చేరగల క్షిపణుల సామర్థ్యాన్ని పెంచి, ఆయుధ సంపత్తిని విస్తరించాలనే కిమ్ సంకల్పాన్ని సూచిస్తున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. కొద్ది రోజుల క్రితం ఉత్తర కొరియా పార్లమెంట్‌లో కిమ్ చేసిన ప్రసంగంలో దేశాన్ని శాశ్వత అణు శక్తిగా నిలబెట్టే దిశగా అడుగులు వేస్తామని చెప్పారు. మధ్యప్రాచ్య యుద్ధాన్ని ప్రస్తావిస్తూ అమెరికాపై 'రాష్ట్ర ఉగ్రవాదం, దాడి ధోరణి' ఆరోపణలు చేశారు. కొరియన్ సెంట్రల్ న్యూస్ ఏజెన్సీ నివేదిక ప్రకారం కార్బన్ ఫైబర్ పదార్థంతో అప్‌గ్రేడ్ చేసిన ఈ కొత్త ఇంజిన్ గరిష్ఠంగా ఒత్తిడి 2,500 కిలోటన్నులుగా నమోదైంది. సెప్టెంబరులో జరిగిన ఇలాంటి ఘన ఇంధన ఇంజిన్ పరీక్షలో ఇది సుమారు 1,971 కిలోటన్నులుగా ఉండేది.

ఇంజిన్ శక్తిని పెంచడం వెనుక ఒకే క్షిపణిలో అనేక అణు వార్‌హెడ్‌లను అమర్చి, అమెరికా రక్షణ వ్యవస్థలను దాటిచెప్పే అవకాశాన్ని పెంచాలనే యత్నం ఉన్నట్లు పరిశీలకులు చెబుతున్నారు. పరీక్ష ఎప్పుడు, ఎక్కడ జరిగింది అనే వివరాలు కెసీఎన్ఏ వెల్లడించలేదు. ఐదేళ్ల సైనిక విస్తరణ ప్రణాళికలో భాగంగా ఈ పరీక్ష నిర్వహించినట్లు తెలిపింది. ఈ ప్రణాళికలో "వ్యూహాత్మక దాడి సామర్థ్యాల" మెరుగుదల ప్రధాన లక్ష్యమని పేర్కొంది. దీనర్థం అమెరికా ఖండాన్ని లక్ష్యంగా చేసుకున్న అణు సామర్థ్యంతో కూడిన అంతర్మహాద్వీప క్షిపణుల అభివృద్ధి అని అర్థమవుతోంది. కిమ్ తాజా ఇంజిన్ పరీక్ష దేశ వ్యూహాత్మక సైనిక బలాన్ని అత్యున్నత స్థాయికి తీసుకెళ్తుందని వ్యాఖ్యానించినట్లు కొరియన్ సెంట్రల్ న్యూస్ ఏజెన్సీ తెలిపింది. ఇటీవలి సంవత్సరాల్లో ఉత్తర కొరియా పలు రకాల అంతర్మహాద్వీప క్షిపణులను ప్రయోగించింది. ఘన ఇంధన క్షిపణులు ముందస్తు గుర్తింపును కష్టతరం చేస్తాయి. పాత ద్రవ ఇంధన క్షిపణులను ప్రయోగానికి ముందు ఇంధనం నింపాల్సి రావడం వల్ల అవి ఎక్కువసేపు సిద్ధంగా ఉండలేవు.

**ట్రంప్ తో చర్చల తర్వాత వేగం...**

కొంతమంది విదేశీ నిపుణుల అభిప్రాయం ప్రకారం వాతావరణంలో తిరిగి ప్రవేశించే సమయంలో వార్‌హెడ్‌లు ఎదుర్కొనే తీవ్ర పరిస్థితులను తట్టుకునే సాంకేతిక సామర్థ్యం ఇంకా ఉత్తర కొరియాకు పూర్తిగా సిద్ధం కాలేదని అంటున్నారు. అయితే మరికొందరు దీన్ని ఖండిస్తూ, ఎన్నేళ్లుగా అణు, క్షిపణి కార్యక్రమాలు కొనసాగుతున్నందున ఈ సవాళ్లను అధిగమించి ఉండవచ్చని భావిస్తున్నారు. 2019లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తో కిమ్ జరిపిన చర్చలు విఫలమైన తర్వాత ఉత్తర కొరియా అణు ఆయుధ విస్తరణపై మరింత దృష్టి పెట్టింది. ఫిబ్రవరిలో జరిగిన వర్కర్స్ పార్టీ సమావేశంలో ట్రంప్‌తో సంభాషణలకు తలుపులు తెరిచే అవకాశం ఉందని కిమ్ చెప్పినా, ముందుగా అణు నిరాయుధీకరణను షరతుగా పెట్టవద్దని వాషింగ్టన్‌కు సూచించారు.

## ఈ ఎమోషనల్ డైలాగుల వల్ల అమరావతి రైతులకు న్యాయం జరగదు

- మొదటి పేజి తరువాయి

గతంలో ఇస్తామన్న నివాస, వాణిజ్య ప్లాట్లతో పాటు, 2013 భూసేకరణ చట్టం ప్రకారం అదనంగా నష్టపరిహారం కూడా చెల్లించాలని కోరారు. ఈ మేరకు ట్వీట్ చేశారు."ఒక రైతుగా అడుగుతున్నా. నా అమరావతి రైతు సోదరుల కోసం అధికారపార్టీని అడుగుతున్నా. 2015లో ల్యాండ్ పూలింగ్‌కు భూములు ఇచ్చిన రైతుల్లో ఎవరైనా వారికి కేటాయించిన ప్లాట్‌లో ఇల్లు కట్టుకోగలిగారా? వారిలో ఏ ఒక్క రైతు అయినా వారికి ఇచ్చిన కమర్షియల్ స్థలంలో ఒక షాపింగ్ కాంప్లెక్స్ కట్టగలిగారా? ఈ 11 ఏళ్ళ కాలంలో వారికి కేవలం ఏడాదికి ఇంత అని నామమాత్రంగా డబ్బు ఇవ్వటం వల్ల కలిగిన లాభం ఏమిటి? రైతుల త్యాగాలు వెల కట్టలేనివి అని నిన్న శాసన సభలో పలువురు సభ్యులు చెప్పారు. ఈ ఎమోషనల్ డైలాగుల వల్ల రైతులకు న్యాయం జరగదు. భూములు ఇచ్చిన రైతులకు ఇప్పటికి అయినా ఇంతకు ముందు మీరు ఇస్తాం అన్న ఇళ్ల స్థలం, కమర్షియల్ స్థలం మాత్రమే కాకుండా, అదనంగా ఫెయిర్ కాంపిన్సేషన్ చట్టం 2013 ప్రకారం నష్ట పరిహారం ఇవ్వండి. అసైన్డ్ భూముల విషయంలో ఒరిజినల్ హక్కుదారులకే నష్ట పరిహారం ఇవ్వండి. అలాగే మరో విషయాన్ని కూడా అడుగుతున్నా, నిరుపేదలకు గత ప్రభుత్వం కేటాయించిన 50 వేల ఇళ్ల పట్టాలను మీరెందుకు రద్దు చేశారు? ఆ ప్లాట్లను ఆ నిరుపేదలకే తిరిగి ఇవ్వండి. ఒక వైపు లక్షల కోట్లతో రాజధాని కడతాం అంటున్నారు. మీరు కట్టండి కానీ, ఆ భూములు ఇచ్చిన రైతులకే న్యాయం చేయనట్టయితే, ఆ నిర్మించే భారీ భవనాల పునాదులు ఎవరి భూముల్లో నిర్మిస్తున్నారో వారికే సంతృప్తి, సంతోషం కలిగించనట్టయితే ఏమిటి ప్రయోజనం? అలా నిర్మించే రాజధాని వల్ల ఏ ధనికులకి, బూర్జువాలకి లాభం కలుగుతుందో ప్రజలు కూడా ఆలోచన చేస్తారని మీరు కూడా గమనించండి" అంటూ విజయసాయిరెడ్డి తన ట్వీట్ లో పేర్కొన్నారు.

# ఆ బాధ్యతను లోకేశ్ కు అప్పగిస్తున్నా

- మొదటి పేజి తరువాయి

డ్వాక్రా సంఘాలతో మహిళా సాధికారతకు బాటలు వేశాం. బీసీలకు రాజ్యాధికారం, ఎస్సీలకు వర్గీకరణ, ఎస్టీలు, మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేశాం" అని వివరించారు.

**టీడీపీని ఫినిష్ చేస్తామన్నారు... వాళ్లే ఫినిష్ అయ్యారు**

పార్టీ ప్రస్థానంలో ఎన్నో సంక్షోభాలను, సవాళ్లను ఎదుర్కొన్నామని చంద్రబాబు అన్నారు. "టీడీపీని ఫినిష్ చేస్తామన్న వారే ఫినిష్ అయ్యారు. ఎంతోమంది కార్యకర్తలు త్యాగాలు చేశారు, ప్రాణాలు కోల్పోయారు. నాపై అలిపిరిలో హత్యాయత్నం జరిగింది. 2019-24 మధ్య కాలంలో నన్ను కూడా అక్రమంగా జైల్లో పెట్టారు. గత ప్రభుత్వ విధ్వంసంపై లోకేశ్ యువగళం పాదయాత్రను అడుగడుగునా అడ్డుకున్నారు. అయినా కార్యకర్తల అండతోనే ముందుకు సాగాం. ఇన్నేళ్ల ప్రస్థానం, నేటి ఈ అధికారం అంతా కార్యకర్తల త్యాగాల ఫలితమే" అని భావోద్వేగంగా ప్రసంగించారు. చంద్రయ్య అనే కార్యకర్త త్యాగాన్ని గుర్తుపెట్టుకుని, ఆయన కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చామని ఈ సందర్భంగా గుర్తుచేశారు.

**'సూపర్ సిక్స్'తో సంక్షేమ పాలన**

2024 ఎన్నికల్లో బీజేపీ-జనసేనతో కలిసి చారిత్రక విజయం సాధించామని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కార్యకర్తలు కాలర్ ఎగరేసేలా పాలన అందిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. "సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశాం. దేశంలోనే ఎవరూ ఇవ్వని విధంగా రూ.4,000 సామాజిక పెన్షన్ ఇస్తున్నాం. తల్లికి వందనం, స్త్రీ శక్తి వంటి పథకాలను అమలు చేస్తున్నాం. డీఎస్సీ, పోలీస్ రిక్రూట్‌మెంట్ చేపట్టాం. తాజాగా 10 వేల పోస్టులతో జాబ్ క్యాలెండర్ ఇచ్చాం. చెప్పినట్టుగానే 20 లక్షల ఉద్యోగాలు కల్పించే దిశగా పరిశ్రమలను ఆకర్షిస్తున్నాం. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీ ఇచ్చి, నిలబెట్టుకున్నాం. ఈ ఏడాది కూడా పెంచం, భవిష్యత్తులోనూ పెంచబోం" అని స్పష్టం చేశారు.

**ఒకే రాజధాని.. అభివృద్ధి ప్రణాళిక**

రాష్ట్ర భవిష్యత్ ప్రణాళికపై చంద్రబాబు స్పష్టతనిచ్చారు. "పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తాం. అమరావతిలో గతంలో ప్రారంభించిన పనులను 2028 ఆగస్టు నాటికి పూర్తి చేసి ప్రధాని చేతుల మీదుగా ప్రారంభిస్తాం. అమరావతి దేవతల రాజధాని కాబట్టి కొందరు రాక్షసులకు ఇష్టం లేదు. ఇక మూడు ముక్కలాట లేదు. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అదే అమరావతి" అని పునరుద్ఘాటించారు. కార్యకర్తలు నిత్యం ప్రజల్లో ఉంటూ, వైసీపీ తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

**వేదికపై కార్యకర్తలు.. సరికొత్త పంథా**

ఈసారి ఆవిర్భావ దినోత్సవ సభలో ఒక ప్రత్యేకత చోటుచేసుకుంది. 'కార్యకర్తే అధినేత' అనే నినాదాన్ని ఆచరణలో చూపిస్తూ, పార్టీ కోసం కష్టపడిన 19 మంది సామాన్య కార్యకర్తలను వేదికపై ఆసీనులను చేశారు. ముఖ్యమంత్రి, మంత్రులు, సీనియర్ నాయకులు సభికుల మధ్య కూర్చున్నారు. సభా నిర్వహణ బాధ్యతలను యువ నాయకురాలు కావలి గ్రీష్మకు అప్పగించారు. ఈ సందర్భంగా అండమాన్ నికోబార్ దీవుల నుంచి టీడీపీ నేతలు వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. అంతకుముందు, చంద్రబాబు పార్టీ జెండాను ఆవిష్కరించి, ఎన్టీఆర్ విగ్రహానికి నివాళు లర్పించారు. పార్టీ బలోపేతానికి పునరంకితమవుతామని కార్యకర్తలతో కలిసి ఆయన ప్రతిజ్ఞ చేశారు.

## కార్యకర్తలకు చంద్రబాబు, లోకేశ్ ఆత్మీయ విందు, ఘనసత్కారం...

తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేశ్ తమ నివాసంలో పార్టీ సీనియర్ కార్యకర్తలకు ఆత్మీయ విందు ఇచ్చారు. పార్టీ ఆవిర్భావం నుంచి నిరంతరం సేవలందిస్తున్న సీనియర్లను ఈ కార్యక్రమానికి ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా చంద్రబాబు, లోకేశ్ విందుకు హాజరైన ప్రతి కార్యకర్త వద్దకు వెళ్లి వారి ఆరోగ్య, కుటుంబ పరిస్థితులను ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. పార్టీ కోసం కార్యకర్తలు చేసిన పోరాటాలు, త్యాగాలు ఎప్పటికీ మర్చిపోలేమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. వారి సేవలను ఆయన కొనియాడారు. తమను కుటుంబ సభ్యులుగా భావించి, స్వయంగా ఇంటికి ఆహ్వానించి విందు ఇవ్వడం జీవితంలో మర్చిపోలేని అనుభూతి అని కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. అధినేత చూపిన ఆదరణకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం, విందుకు హాజరైన కార్యకర్తలందరినీ చంద్రబాబు, లోకేశ్ కొత్త బట్టలు పెట్టి, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

## గల్ఫ్ దేశాలకు ప్రధాని మోదీ కృతజ్ఞతలు.. కష్టకాలంలో అండగా నిలిచాయని ప్రశంస

పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ వాతావరణంలో చిక్కుకుపోయిన భారతీయ పౌరులను సురక్షితంగా స్వదేశానికి తరలించడంలో సహాయం అందించిన గల్ఫ్ దేశాలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధన్యవాదాలు తెలిపారు. కష్టకాలంలో భారతీయులకు అండగా నిలిచిన యూఏఈ, సౌదీ అరేబియా, ఖతార్, ఒమన్ దేశాల నాయకత్వానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇరాన్-అమెరికా మధ్య ఉద్రిక్తతల కారణంగా విమాన సర్వీసులు నిలిచిపోయినప్పుడు, వేలాది మంది భారతీయులను తమ దేశాల మీదుగా స్వదేశానికి పంపేందుకు గల్ఫ్ దేశాలు చూపిన చొరవ మరువలేనిదని ప్రధాని అన్నారు. ఈ సంక్షోభ సమయంలో దుబాయ్, అబుదాబీ, మస్కట్ విమానాశ్రయాలు భారతీయుల తరలింపునకు కీలక కేంద్రాలుగా మారాయి. ముఖ్యంగా ఇరాన్ నుంచి భారతీయులను ఒమన్ మీదుగా తీసుకొచ్చేందుకు ప్రత్యేక అనుమతులు మంజూరు చేయడం వారి సహకారానికి నిదర్శనమని పేర్కొన్నారు.

గల్ఫ్ దేశాలతో భారత్‌కు ఉన్న బలమైన దౌత్య సంబంధాల వల్లే ఎలాంటి ఆటంకాలు లేకుండా వేలాది మందిని సురక్షితంగా తీసుకురాగలిగామని ప్రధాని మోదీ వివరించారు. "కష్టకాలంలో ఆదుకున్న గల్ఫ్ దేశాల నాయకులకు భారత్ ఎప్పటికీ రుణపడి ఉంటుంది" అని ఆయన వ్యాఖ్యానించారు. అదేవిధంగా, గల్ఫ్ ప్రాంతంలో నివసిస్తున్న లక్షలాది మంది భారతీయ కార్మికులు, వారి కుటుంబాల భద్రతను పర్యవేక్షిస్తున్న ఆయా దేశాల ప్రభుత్వాలకు కూడా ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు.

## పాకిస్థాన్ ఇప్పుడు 'గౌరవనీయ మధ్యవర్తి'... ఇది కేంద్ర వైఫల్యమే

ఒకప్పుడు ఏకాకిగా ఉన్న పాకిస్థాన్‌కు, పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో అమెరికా నుంచి కొత్తగా గౌరవం, మధ్యవర్తి హోదా లభించడంపై కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించింది. ఇది ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వ విదేశాంగ విధాన వైఫల్యానికి నిదర్శనమని ఆరోపించింది.

కాంగ్రెస్ సీనియర్ నేత, పార్టీ కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జ్ జైరాం రమేశ్ మాట్లాడుతూ... గతంలో క్లింటన్, బుష్, ఒబామా, బైడెన్ వంటి అమెరికా అధ్యక్షులు పాకిస్థాన్‌తో కఠినంగా వ్యవహరించారని గుర్తుచేశారు. 2008 ముంబై ఉగ్రదాడుల తర్వాత అంతర్జాతీయంగా ఏకాకిగా మారిన పాక్‌కు ఇప్పుడు ట్రంప్ హయాంలో కొత్త ఆదరణ లభించిందన్నారు. "భారత్ సైనికపరంగా 'ఆపరేషన్ సిందూర్'లో విజయం సాధించినా, దాన్ని దౌత్యపరంగా సద్వినియోగం చేసుకోవడంలో మోదీ ప్రభుత్వం విఫలమైంది. విదేశాంగ మంత్రి జైశంకర్ మాటల్లో చెప్పాలంటే పాకిస్థాన్ ఇప్పుడు 'గౌరవనీయ మధ్యవర్తి'గా మారింది. ఇది మోదీ ప్రభుత్వ ఘోర వైఫల్యానికి నిదర్శనం" అని జైరాం రమేశ్ విమర్శించారు.

కాంగ్రెస్ ఆరోపణలను బీజేపీ గట్టిగా తిప్పికొట్టింది. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ మాట్లాడుతూ... ప్రధాని మోదీ దేశ ఆత్మగౌరవాన్ని కాపాడుతూ తన కర్తవ్యాన్ని నిర్వర్తిస్తున్నారని, కానీ కాంగ్రెస్ నిరంతరం దేశాన్ని తప్పుదోవ పట్టిస్తోందని మండిపడ్డారు. పాకిస్థాన్‌ను 'దళారీ' అని పిలిచినందుకు విదేశాంగ మంత్రి జైశంకర్‌ను ఆయన అభినందించారు.

ఇటీవల మార్చి 25న జరిగిన అఖిలపక్ష సమావేశంలో విదేశాంగ మంత్రి జైశంకర్ మాట్లాడుతూ "భారత్ ఎప్పటికీ 'దళారీ' దేశంగా ఉండబోదు" అని వ్యాఖ్యానించారు. ఇప్పుడు ఇదే 'దళారీ' పదం చుట్టూ కాంగ్రెస్, బీజేపీ మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది.

## తమిళనాడు ఎన్నికలు: యూత్ కోసం విజయ్ స్పెషల్ అజెండా

తమిళనాడు రాజకీయాల్లో తనదైన ముద్ర వేసేందుకు సిద్ధమైన నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత విజయ్, యువతనే లక్ష్యంగా చేసుకుని కీలకమైన అడుగులు వేస్తున్నారు. ఆదివారం నుంగంబాక్కంలో జరిగిన ఓ కార్యక్రమంలో, రాష్ట్ర యువత భవిష్యత్తును మార్చేందుకు ఉద్దేశించిన 10 పాయింట్ల సమగ్ర యూత్ అజెండాను ఆయన ఆవిష్కరించారు. తాము అధికారంలోకి వస్తే ఈ హామీలను కచ్చితంగా అమలు చేస్తామని, ఇవి కేవలం వాగ్దానాలు కావని, ఒక 'గ్యారెంటీ' అని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ.. "ఇది కేవలం ఒక హామీ కాదు, ఇది టీవీకే గ్యారెంటీ... మీ సోదరుడు విజయ్ గ్యారెంటీ" అని యువతతో నేరుగా సామాజిక ఒప్పందం చేసుకుంటున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలో పెరుగుతున్న నిరుద్యోగ సమస్యపై స్పందిస్తూ, విద్య, ఉపాధి, పాలన సంస్కరణలే తమ ప్రధాన లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

**విజయ్ ప్రకటించిన ముఖ్య హామీలు ఇవే:**

ప్రభుత్వ ఉద్యోగ నియామకాల కోసం 'తమిళనాడు రిక్రూట్‌మెంట్ అకౌంటబిలిటీ అండ్ ట్రాన్స్‌పరెన్సీ యాక్ట్' తీసుకొస్తామని విజయ్ తెలిపారు. దీని ద్వారా ప్రతి ఏటా ఉద్యోగాల భర్తీకి ఒక స్థిరమైన క్యాలెండర్ విడుదల చేసి, ఏడాదిలోగా నియామక ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. ఈ ప్రక్రియ పూర్తయ్యే వరకు, 25 ఏళ్లు పైబడిన పట్టభద్రులకు నెలకు రూ. 4,000, డిప్లొమా, ఐటీఐ పూర్తి చేసినవారికి రూ. 2,500 చొప్పున నిరుద్యోగ భృతి అందిస్తామని హామీ ఇచ్చారు.

ఉన్నత చదువులకు ఆర్థిక ఇబ్బందులు అడ్డంకి కాకూడదనే లక్ష్యంతో 'ఎడ్యుకేషన్ గ్యారెంటీ స్కీమ్' కింద రూ. 20 లక్షల వరకు ఎలాంటి పూచీకత్తు లేకుండా రుణాలు అందిస్తామన్నారు. అలాగే, ఏటా ఐదు లక్షల మంది యువతకు ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేసి, గ్రాడ్యుయేట్లకు రూ. 10,000, డిప్లొమా హోల్డర్లకు రూ. 8,000 స్టైఫండ్ ఇస్తామని చెప్పారు.

యువతలో వ్యవస్థాపకతను ప్రోత్సహించేందుకు రూ. 25 లక్షల వరకు రహిత రుణాలు అందిస్తామన్నారు. అలాగే, కనీసం 75% స్థానికులకు ఉద్యోగాలు కల్పించే కంపెనీలను ప్రోత్సహించడానికి "తమిళ్ ఎంప్లాయ్‌మెంట్ క్రెడిట్ సిస్టమ్" ప్రవేశపెడతామని తెలిపారు. "మత్తుపదార్థాల రహిత తమిళనాడు"ను నిర్మించడం తమ ప్రధాన లక్ష్యాల్లో ఒకటని విజయ్ స్పష్టం చేశారు. ఇందుకోసం కఠినమైన చట్టాలు తీసుకురావడంతో పాటు, పాఠశాలలు, కళాశాలల్లో యాంటీ-డ్రగ్ క్లబ్స్ ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తామన్నారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువయ్యేలా స్థానిక సంస్థల్లో 'చీఫ్ మినిస్టర్స్ పీపుల్ సర్వీస్ అసోసియేట్స్'గా యువతను నియమించి, వారికి నెలకు రూ. 18,000 గౌరవ వేతనం ఇస్తామన్నారు.

విధాన రూపకల్పనలో యువత భాగస్వామ్యం కోసం 'యూత్ అడ్వైజరీ కౌన్సిల్' ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. వీటితో పాటు, 1.5 లక్షల మంది యువతకు 'క్రియేటర్-ప్రెన్యూర్' కార్యక్రమం కింద మూలధనం, రాష్ట్రవ్యాప్తంగా 500 ప్రత్యేక పాఠశాలల ఏర్పాటు వంటివి తన అజెండాలో ఉన్నాయని విజయ్ వివరించారు. ఈ ప్రకటనలన్నీ తమిళనాడు యువత భవిష్యత్తును సురక్షితం చేయడానికేనని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ యువత కేంద్రంగానే రాజకీయాలు చేస్తుందని విజయ్ స్పష్టం చేశారు.

## గల్ఫ్ ప్రాంతాన్ని సురక్షితంగా దాటిన రెండు భారత నౌకలు

గల్ఫ్ ప్రాంతం నుంచి రెండు భారీ ఎల్పీజీ క్యారియర్లు సురక్షితంగా భారత్ తీరం వైపు ప్రయాణిస్తున్నాయి. బీడబ్ల్యూ టీవైఆర్, బీడబ్ల్యూ ఈఎల్ఎమ్ అనే ఈ నౌకల్లో సుమారు 94,000 మెట్రిక్ టన్నుల ఎల్పీజీ ఉంది. ఈ మేరకు ఆదివారం కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. మంత్రిత్వ శాఖ వివరాల ప్రకారం, బీడబ్ల్యూ టీవైఆర్ నౌక మార్చి 31న ముంబైకి, బీడబ్ల్యూ ఈఎల్ఎమ్ నౌక ఏప్రిల్ 1న న్యూ మంగళూరుకు చేరుకోనున్నాయి. గల్ఫ్ ప్రాంతంలో పనిచేస్తున్న భారత నౌకలు, నావికుల భద్రతకు అన్ని రకాల చర్యలు తీసుకున్నామని, గత 24 గంటల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగలేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రస్తుతం పశ్చిమ పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో 18 భారత నౌకలు, 485 మంది భారత నావికులు ఉన్నట్లు తెలిపింది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ (డీజీ షిప్పింగ్), నౌకల యజమానులు, భారత రాయబార కార్యాలయాలతో కలిసి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తోంది. ఇందుకోసం ఏర్పాటు చేసిన డీజీ షిప్పింగ్ కంట్రోల్ రూమ్ 24ఐ7 పనిచేస్తోందని, ఇప్పటివరకు 942 మంది నావికులను సురక్షితంగా స్వదేశానికి తరలించడంలో సహాయపడిందని పేర్కొంది. గత 24 గంటల్లో నలుగురు నావికులను తరలించినట్టు తెలిపింది. భారత్‌లోని అన్ని ఓడరేవుల్లో కార్యకలాపాలు సాధారణంగానే కొనసాగుతున్నాయని, ఎక్కడా రద్దీ లేదని మంత్రిత్వ శాఖ వెల్లడించింది. విదేశాంగ శాఖ, ఇతర సముద్రయాన భాగస్వాములతో కలిసి నావికుల సంక్షేమం, నిరంతరాయ సముద్ర కార్యకలాపాల కోసం కృషి చేస్తున్నట్లు తెలిపింది. గల్ఫ్, పశ్చిమాసియా ప్రాంతంలోని భారతీయుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, సహాయం కోసం ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లు, 24ఐ7 హెల్ప్‌లైన్‌లు పనిచేస్తున్నాయని విదేశాంగ శాఖ వివరించింది.

## ఆకివీడు రామాలయ పునర్నిర్మాణంపై రఘురామ కీలక ప్రకటన

- మొదటి పేజి తరువాయి

యత్నం జరిగిన ప్రదేశంలోనే ఈ ఆలయాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మించనున్నట్లు వెల్లడించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

ఈ మేరకు ఆయన ఆదివారం నాడు ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేశారు. ప్రముఖ హిందూ సంస్థల ఆధ్వర్యంలో, సుప్రసిద్ధ స్థపతి (శిల్పకళా నిపుణుడు) డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి గారి నేతృత్వంలో ఈ నిర్మాణం జరుగుతుందని పేర్కొన్నారు. శిల్పకళ, వాస్తు, ఆగమ శాస్త్రాలకు అనుగుణంగా పూర్తిగా కృష్ణ శిలతో ఆలయాన్ని నిర్మిస్తామని, కనీసం 8 శతాబ్దాల పాటు చెక్కుచెదరని విధంగా ఈ నిర్మాణం ఉంటుందని రఘురామ వివరించారు. త్వరలోనే ఆలయ నిర్మాణ పనులు ప్రారంభిస్తామని ఆయన పేర్కొన్నారు. శ్రీరామనవమి సందర్భంగా ఇదే ఆలయం వద్ద రఘురామకృష్ణరాజుపై కొందరు దాడికి యత్నించిన ఘటన కలకలం రేపడం తెలిసిందే.

## వినూత్న రీతిలో టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవం...

- మొదటి పేజి తరువాయి

భారీ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ ఆవిర్భావ సభను "కార్యకర్తే అధినేత" అనే నినాదాన్ని ప్రతిబింబించేలా నిర్వహించడం విశేషం. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన 19 మంది సామాన్య కార్యకర్తలను వేదికపై కూర్చోబెట్టి గౌరవించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ వంటి సీనియర్ నేతలు సభికుల మధ్యలో ఆశీనులయ్యారు. గత ప్రభుత్వ హయాంలో వేధింపులు ఎదుర్కొన్న వారికి, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్న వారికి ఈ వేదికపై ప్రాధాన్యం ఇచ్చారు. సభా నిర్వహణ బాధ్యతలను యువ ఎమ్మెల్సీ కావలి గ్రీష్మకు అప్పగించారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ కార్యకర్తలు పార్టీతో తమకున్న అనుబంధాన్ని, తాము చేసిన సేవను భావోద్వేగంతో పంచుకున్నారు. తమ లాంటి సామాన్య కార్యకర్తలను గౌరవించే ఏకైక పార్టీ టీడీపీనేనని వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపింది.

## మంత్రి పొంగులేటిని బర్తరఫ్ చేయాలి... గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ నిరసన

- మొదటి పేజి తరువాయి

చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ అక్రమాలకు పాల్పడిందని ఆరోపిస్తూ, దీనిపై సభా సంఘం లేదా హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఇదే విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు లేఖ రాశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వ ఆధారాలతోనే హరీశ్ రావు ఈ కుంభకోణాన్ని బయటపెట్టారని అన్నారు. ఇతర కంపెనీలపై కఠిన చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వం, మంత్రి కుటుంబ సంస్థపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ కంపెనీతో మంత్రి భార్య, కుమారుడు, సోదరుడికి ప్రత్యక్ష సంబంధాలున్నాయని, 2020-22 మధ్య పొంగులేటి ఛైర్మన్‌గా ఉన్నారని కేటీఆర్ గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మంత్రి పొంగులేటిని కాపాడే ప్రయత్నం చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఈ వ్యవహారంలో సీఎంకు కూడా ప్రమేయం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సభా సంఘాన్ని ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో గవర్నర్‌కు ఫిర్యాదు చేసి, ఈ అంశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళతామని హెచ్చరించారు.

## టీడీపీ స్థాపక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 29 :** టీడీపీ పార్టీ స్థాపక దినోత్సవాన్ని పురస్కరించు కుని వసతి గృహ విద్యార్థులకు పుస్తకాలు, విద్యా సామాగ్రి పంపిణీ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమం వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ ఆధ్వర్యంలో జరిగింది.ఎం వి పి కాలనీ సెక్టార్-4లోని సామా జిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వెలగపూ డి రామకృష్ణ బాబు కుమారుడు వెలగపూడి ప్రతాప్ రుద్ర హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడిన ప్రణవ్ గోపాల్, టీడీపీ స్థాపక దినో త్సవాన్ని విద్యార్థుల మధ్య నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. తెలుగు ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీకగా టీడీపీ పార్టీ ఆవిర్భవించిందని తెలిపారు. పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చి, బడుగు బలహీన వర్గాలకు చేరువ చేసిన విషయాన్ని గుర్తుచేశారు. "కూడు, గూడు, గుడ్డ" అన్న నినాదంతో ప్రతి ఒక్కరికీ మౌలిక అవసరాలు అందాలనే లక్ష్యంతో పార్టీ ముందుకు సాగిందన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.
అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకు లు నెక్కంటి సత్తిబాబు, గేదెల నాగరాజు, ఎ. రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పెన్ పవర్ ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# భక్తుల పాలిట కొంగుబంగారం శ్రీ మరిడీ మహాలక్ష్మీ





**నర్సీపట్నం, పెన్ పవర్ (మార్చి 28) :** కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా, భక్తుల పాలిట కొంగుబంగారంగా శ్రీ శ్రీ శ్రీ మరిడి మహాలక్ష్మి అమ్మవారు పూజలు అందుకుంటున్నారు. నర్సీపట్నం మున్సిపాలిటీ పెద్దచెరువు వద్ద వేంచేసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ మరిడి మహాలక్ష్మి అమ్మవారు స్వర్గీయ రుత్తల లత్సాపాత్రుడు కుటుంబం ఇలవేల్పుగా సేవలు అందుకుంటున్నారు. లత్సాపాత్రుడు మనవడిగా అమ్మవారి జాతరను నాలుగున్నర దశాబ్దాల పాటు స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, తన బుజస్కందాలపై వేసుకొని నడిపిస్తున్నారు. రెండేళ్లకోసారి జరిగే ఈ మరిడమ్మ జాతర ఈ ఏడాది ఏప్రిల్ 1న అత్యంత వైభవంగా జరిపేందుకు అయ్యన్నపాత్రుడు కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఏడాది అమ్మవారి జాతర నిర్వహణను అయ్యన్న కుమారులు చింతకాయల విజయ్, రాజేష్ తమ బాధ్యతగా తీసుకొని నిర్వహిస్తున్నారు. ఇప్పటికే ఊరంతా విద్యుత్ దీపాలు, లక్షకు పైగా తరలివచ్చే ప్రజల కోసం అన్ని రకాల ఏర్పాట్లు పూర్తిచేసి, నిరంతరాయంగా పర్యవేక్షిస్తున్నారు. అమ్మవారి గరగలతో సాంప్రదాయ బద్ధంగా మూడు జాగారాలను పూర్తి చేశారు. ఈనెల 31న పెద్ద జాగారం, ఏప్రిల్ 1న అమ్మవారి పండుగ నిర్వహించనున్నారు. ఆలయం వద్ద భక్తుల కోసం క్యూ లైన్ ల ఏర్పాటు, వృద్ధులు, వికలాంగులు, పిల్లల దర్శనం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.
ఎండలు విపరీతంగా ఉండడంతో భక్తుల కోసం మజ్జిగ, మంచినీరు అందుబాటులో ఉంచుతున్నారు. ప్రత్యేక వైద్య శిబిరాలను కూడా ఏర్పాటు చేస్తున్నారు. ప్రతి ఇంటికి అమ్మవారి జాతర సందర్భంగా బంధువులు వచ్చే అవకాశం ఉండడంతో ఎలాంటి ఆటంకాలు లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసేలా అధికారులను స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆదేశాలు ఇచ్చారు. మున్సిపాలిటీలో ఎక్కడా పారిశుధ్య సమస్య తలెత్తకుండా, ప్రక్క నియోజకవర్గాల నుండి ప్రత్యేకంగా పారిశుధ్య సిబ్బందిని కూడా రప్పిస్తున్నారు. జాతరను పురస్కరించుకొని ఆలయానికి రంగులు వేయడంతో పాటు, అమ్మవారి విగ్రహానికి అయ్యన్న కుటుంబం సమర్పించిన పట్టు వస్త్రాలు, నగలు అలంకరించి భక్తుల దర్శనం కోసం సిద్ధం చేశారు. అమ్మవారికి మట్టి పిడతలో నైవేద్యం పెట్టి ఆలయ ఆవరణలో సమర్పించడం ఇక్కడి ప్రజల ఆచారం. అందుకు అనుగుణంగా భక్తులు సమర్పించే పిడతలు పెట్టేందుకు ప్రత్యేకంగా గద్దెను ఏర్పాటు చేశారు. అయితే ఇప్పటి తరానికి అమ్మవారి ఆలయ పూర్వపరాలు, విశేషాలు తెలిసే అవకాశం లేనందున, ఆ వివరాలన్నింటినీ తెలియజేసే చిన్న ప్రయత్నం పెన్ పవర్ చేపట్టింది.

### అమ్మవారి ఆలయ చరిత్ర, పూర్వపరాలు

పూర్వం శ్రీ మరిడి మహాలక్ష్మి అమ్మవారి ఆలయం ప్రస్తుత తహశీల్దార్ కార్యాలయ ఆవరణలోని రావిచెట్టు తొర్రలో ఉండేది. అప్పుడు స్వర్గీయ లత్సాపాత్రుడు అల్లుడైన చింతకాయల వరహాలు దొర ఆధ్వర్యంలో మరిడమ్మ ఉత్సవాలు జరిగేవి. ఈ అమ్మవారి జాతరకు ముగింపులో జరిగే బాణాసంచా పోటీలు ఆది నుంచి ఆసక్తికరంగా ఉండేవి. అయితే ఈ ప్రదేశంలో స్థలాభావం వల్ల జాతర నిర్వహణ కష్టంగా ఉండడంతో అమ్మవారి ఆలయాన్ని అబీద్ సెంటర్లోని ఇందిరా మార్కెట్లోకి తరలించారు. వరహాలు దొర ఆధ్వర్యంలో అడుగుకు ఒక మేకపోతును బలి ఇచ్చి, అమ్మవారిని ఇందిరా మార్కెట్లో ఉంచి, అక్కడ చిన్న ఉపాలయాన్ని నిర్మించారు. ఇక్కడ కూడా అమ్మవారి జాతర నిర్వహణ ఇబ్బందిగా మారడంతో, అమ్మవారిని పెద్ద చెరువు వద్దకు తరలించి, అక్కడ చిన్న పాకలో ఉంచారు. తర్వాత తాత, తండ్రుల నుంచి వారసత్వం అందుకున్న స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తమ ఇలవేల్పు అయిన అమ్మవారి ఆలయాన్ని నిర్మించాలని సంకల్పించారు. భారీ వ్యయంతో, పెద్దాపురం నుండి శిల్పులను రప్పించి, 12 రోజులు పాటు యజ్ఞ యాగాలు నిర్వహించి అమ్మవారికి పెద్ద ఆలయమే నిర్మించారు. అమ్మవారి మూల విరాట్ కు ప్రాణ ప్రతిష్ట జరిపించి, అర్చకులను ఏర్పాటు చేసి, నిత్యం ధూప దీప నైవేద్యాలు ఇబ్బందులు లేకుండా తానే స్వయంగా నిర్వహణ బాధ్యతలు తీసుకున్నారు. అమ్మవారికి ఎలాంటి మడులు, మాన్యాలు, ఇతర ఆదాయాలు లేనందున అయ్యన్న కుటుంబమే నిర్వహణ బాధ్యతలు తీసుకుంది. అప్పటినుండి రెండేళ్ల కోమారు అమ్మవారి జాతరను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తూ వస్తున్నారు. చైత్ర శుద్ధ పౌర్ణమి నాడు మరిడమ్మ జాతర నిర్వహిస్తారు. అమ్మవారి గరగలను 11 రోజులు ముందుగానీ, తొమ్మిది రోజులు ముందుగానీ, ఏడు రోజులు ముందుగానీ తీయడం జరుగుతుంది. హరిజన వీధిలో మ(్ర నూకాలమ్మ ఇంటి వద్ద ఉండే ఈ గరగలను దూపదీప నైవేద్యాలతో, డప్పులు, డోలు సన్నాయి వాయిద్యాలతో ఊరేగింపుగా మొట్టమొదటిగా స్వర్గీయ రుత్తల లత్సాపాత్రుడు ఇంటికి తీసుకురావడం ఆనవాయితీ. ఆ ఇంటి వద్ద అమ్మవారి గరగలకు మొదటి పాన్పు వేసి పసుపు కుంకుమలు సమర్పించిన అనంతరం, పురవీధులలో ఊరేగిస్తారు. అయ్యన్నపాత్రుడు కుటుంబ సభ్యులు వెంటరాగా తమ అనుచర గణంతో డప్పులు, వాయిద్యాలతో అత్యంత వైభవంగా ఈ గరగలను గ్రామంలో ప్రతి వీధిలో తిప్పడం జరుగుతుంది. పెద్ద జాగరణ అనంతరం పండుగ రోజు సాయంత్రం సాంప్రదాయ బద్ధంగా అయ్యన్నపాత్రుడు ఇంటి వద్ద నుంచి జాతర మొదలవుతుంది. శక్తి వేషాలు, రెల్లి డ్యాన్సులు, నేల డాన్సులు, కోలాటాలు ఇలా వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలతో అశేష జనవాహిని తరలిరాగా అమ్మవారి గుడికి జాతర చేరుతుంది. అక్కడ పసుపు కుంకుమలు సమర్పించిన అనంతరం మొక్కులు చెల్లించుకుంటారు. ఆ తరువాత జరిగే బాణాసంచా పోటీలు ఈ జాతరకే ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. ఈ ఏడాది అమ్మవారి జాతర నిర్వహణను అయ్యన్న కుమారులు చింతకాయల విజయ్, రాజేష్ లు తమ బాధ్యతగా తీసుకున్నారు. జాతర నిర్వహణ ఏర్పాట్లను వారిద్దరు నిశితంగా పర్యవేక్షిస్తున్నారు. ఈ ఏడాది మరింత వైభవంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. సిబిఎం కాంపౌండ్ నుండి శ్రీకన్య జంక్షన్ వరకు ప్రతి జంక్షన్లోనూ ఒక స్టేజ్ ప్రోగ్రామును ఏర్పాటు చేశారు. ఊరంతా విద్యుత్ దీపాలంకరణలు చేశారు. ప్రజలంతా ఉత్సాహంగా జాతరలో పాల్గొని, అమ్మవారి ఆశీస్సులు పొంది, జాతరను విజయవంతం చేయాలని చింతకాయల విజయ్ పిలుపునిచ్చారు.


# ట్రెడింగ్ లో అమౌంటు పెడితే


# అధిక డబ్బులు వస్తాయని ఆన్లైన్లో ఘరనా మోసం

**2000 కట్టితే చాలు 35000 వస్తాయని ఎర**

**2000 కట్టినా అమౌంట్ రాకపోవడంతో మోసానికి గురయ్యామని గుర్తింపు**

**ఆన్లైన్లో సహాయం పేరుతో మోసానికి గురౌతున్న బాధితులు**




**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, శ్రీకాకుళం. మార్చి 29 :** సైబర్ నేరాగాళ్లు కొత్త ఎత్తుగడలతో ప్రజలను అమాయకులును చేసి తమ జేబులలోకి డబ్బులు గుంజుతున్న వైనం అను నిత్యం ఎక్కడికక్కడ బయటపడుతున్నా వారి మోసాలకు బలౌతున్నారు జిల్లా వాసులు. తాజాగా మరో ఆన్లైన్ మోసం వెలుగులోకి వచ్చింది. ట్రెడింగులో రెండు వేలు పెడితే చాలు మీకు 35000 రూపాయలు వస్తాయి. ఇది ఒకరికి ఒక్కసారి మాత్రమే వస్తాయి, మీరు ఇప్పుడే పంపినట్లయితే మీకు ఒక గంటలో మీకు అమౌంటు వస్తాయంటూ వాట్సాప్ ద్వారా +919604512841 నెంబరు నుండి సుపరిచితుడి వలే మికు సహాయం చేస్తామంటూ పలువురికి మెసేజ్ పంపుతూ వారిని నమ్మించి వారి వద్ద నుండి అమౌంటు లాగేసుకుంటున్న సైబర్ కేటుగాళ్ళు. పలువురు వారు పంపుతున్న మెసేజ్లను నమ్మక ఆ మెసేజ్ ను పట్టించుకోకపోయినా మళ్ళీ అదే నెంబరు నుండి కొందరికి అమౌంటు వచ్చినట్లు డేట్లతో సహా స్క్రీన్ షాట్స్ పెడుతూ గంటలో మీకు అమౌంటు వచ్చేస్తాయి. మీరు వెంటనే కట్టినట్లయితే ట్రేడింగ్ స్టార్ట్ చేస్తానంటూ పదే, పదే మెసేజ్ చేస్తూ ఎదుట వారిని ఒప్పుకునేలా నమ్మకం కలిగించి వాళ్ళు అడిగిన అమౌంటు పంపాక తిరిగి తమకు అమౌంటు గంట తర్వాత రాకపోతే బాధితులు అడిగితే ఆగు వస్తాయని సమాదానం ఇస్తూ రోజులు గడిచినా అమౌంటు రాకపోవడంతో మళ్ళీ బాధితులు తమకు అమౌంటు ఎప్పుడు వస్తాయని మెసేజ్ చేస్తే వస్తాయి ఆగండని కాస్సేపాగాక మళ్ళీ మీరు 200 కట్టాలి ఇది కట్టినట్లయితే వెంటనే వచ్చేస్తాయి అని సమాదానం ఇవ్వడం. బాధితులు అనుమానంతో వెయ్యకపోయినా వారికి సందేహం కలగకుండా ఇదే లాస్ట్ మీరు ఆలస్యం చేసారు కనుక ఈ అమౌంటు పంపితే వెంటనే ఐదు నిమషాల్లో అమౌంటు వచ్చేస్తాయంటూ నమ్మించి మళ్ళీ అమౌంటు వేసుకుంటూ బాధితుల నుండి వేల రూపాయలు గుంజుతున్న వైనం. తాము మోసపోయింది రెండు వేల నుండి మూడు వేల వరకు కావడంతో బాధితులు సైబర్ క్రైం సెల్ కు పిర్యాదు ఇవ్వలేకున్నారు. దీంతో ఆన్లైన్ మోసగాళ్ళు ఇలా డబ్బులు ఆశచూపి వందలమంది నుండి అమౌంటు లాగేసుకుంటున్నారు. ఇటువంటి మోసాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి వీరి బారిన పడకుండా చూడాలని వేడుకుంటున్నారు.


01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి


# అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ బదిలీ,



**కోనసీమ కలెక్టర్ నిశాంతి నియామకం**

**స్టాఫ్ రిపోర్టర్ పాడేరు,పెన్ పవర్, మార్చి 29:** అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. ఆయన్ను ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ ఎండిగా నియమిస్తూ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. దీనితో ఆయన స్థానంలో కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్గా పని చేస్తున్న నిశాంతి అల్లూరి జిల్లాకు నియమితురాలయ్యారు. త్వరలో ఆమె అల్లూరి జిల్లా కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించనున్నారు. జిల్లాలో సుదీర్ఘంగా పనిచేసిన దినేష్ కుమార్ బదిలీపై మిశ్రమ స్పందన విన్నప్పటికీ, పాలన పరంగా ఆయన మంచి మార్కులు సంపాదించారు. జిల్లా కేంద్రంతో పాటు ప్రధాన ప్రాంతాల్లో రోడ్ విస్తరణలో ఎదురైన విమర్శలను ఎదుర్కోవడంలో అతని నాయకత్వం ప్రశంసనీయంగా ఉన్నదని స్థానికులు పేర్కొన్నారు. అలాగే, విలీన మండలాల్లో మరియు విపత్తుల సమయంలో గిరిజనులు, ప్రజల పట్ల ఆయన చూపిన మద్దతును చాలా మంది స్ఫూర్తిదాయకంగా అభినందించారు.



## ఘనంగా తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, శ్రీకాకుళం. మార్చి 29 :** తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పొందూరు మండలంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని కనిమెట్ట గ్రామంలో బస్టాండ్ వద్ద పార్టీ జెండాను ఆమదాలవలస ఎమ్మెల్యే మరియు రాష్ట్ర పియూసి చైర్మన్ కూన రవికుమార్ సతీమణి ప్రమీల ఎగరవేసారు. ఈ కార్యక్రమంలో కనిమెట్ట గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయుకులు మాజీ సర్పంచ్ అన్నెపు శ్రీనివాసరావు, మాజీ నీటిపారుదల మెంబర్ కూన కృష్ణమూర్తిలతో పాటు టిడిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.?

## 11 వ వార్డులో టీడీపీ 44 వ ఆవిర్భావ దినోత్సవం





**విశాఖ తూర్పు,పెన్ పవర్, మార్చి 29:** తూర్పు నియోజకవర్గం 11వ వార్డు అధ్యక్షులు ముగడ రాజారావు.ఇంచార్జ్ అచ్యుతరావు. టిడిపి నాయకులుకాకి గంగరాజు. ఆధ్వర్యంలోస్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన "తెలుగుదేశం పార్టీ" 44వ ఆవిర్భావ వేడుకలు పాత ఆరిలోవ శ్రీ దుర్గాలమ్మ గుడి వద్ద నందమూరి తారక రామారావు విగ్రహంనకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి పతాక ఆవిష్కరణ అనంతరం కేక్ కట్ చేశారు, బాలాజీ నగర్,రవీంద్ర నగర్ శ్రీహరి నగర్,కైలాస్ నగర్, టి ఐ సి పాయింట్ పతాక ఆవిష్కరణ చేశారు, ఈ సందర్భంగ వార్డ్ అధ్యక్షులు మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ 1982 మార్చి 29న తెలుగుదేశం పార్టీ స్థాపించి అతి తక్కువ కాలంలో పార్టీ అధికారంలోకివచ్చి బడుగు బలహీన వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని పేద ప్రజల గుండెల్లో ఆశాజ్యోతి గా ఎన్టీఆర్ నిలిచారనిఅన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కృష్ణంరాజు, మూది అప్పారావు, కలిసా, రేఖాజ్యోతి,నాయుడు, సత్యనారాయణ, సూర్యనారాయణ, ఆదినారాయణ రాజు.శ్రీను, కుమార్, ప్రకాష్ నాయుడు, మహిళలు రావాడ జయ, మజ్జి లక్ష్మి, చందక లలిత, కోడూరి జ్యోతిర్మయి, సీత,బేగం,టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## చుక్కవలసలో ఘనంగా తెలుగుదేశం 44వ పార్టీ ఆవిర్భావ దినోత్సవం.



**చీపురుపల్లి నియోజకవర్గం పెన్ పవర్ మార్చి 29.** చీపురుపల్లి నియోజకవర్గం చుక్క వలసలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శనపతి సత్యన్నారాయణ ఆధ్వర్యంలో తెలుగుదేశం 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం సీనియర్ నాయకులు శనపతి సత్యన్నారాయణ మాట్లాడుతూ మన చీపురుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే పొలిట్ బ్యూరో సభ్యులు మాజీ మంత్రివర్యులు శ్రీ కిమిడి కళా వెంకటరావు మరియు తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు వారి యొక్క ఆదేశాల మేరకు చీపురుపల్లి నియోజకవర్గంలో ప్రతి గ్రామ గ్రామాన తెలుగుదేశం జెండా ఎగరాలనే ఆకాంక్ష మేరకు ఈ కార్యక్రమం చేపట్టబడిందని ఆయన తెలియజేశారు. తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవం అంటే మన తెలుగు తమ్ముళ్లకే కాక తెలుగు రాష్ట్రానికే గొప్ప పండగని ఆయన అన్నారు. ఆత్మగౌరవ నినాదంతో పుట్టిన పార్టీతెలుగు ప్రజల జీవితాల్లో వెలుగు నింపిన పార్టీ మన తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం మనకు ఎంతో గర్వకారణం శనపతి సత్యన్నారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో చుక్క వలస తెలుగుదేశం నాయకులు శనపతి శ్రీనివాస్, శనపతి రమణ , శనపతి సురేష్, శనపతి జగన్నాథం ఎస్ఎంసి చైర్మన్, శనపతి రమేష్, శనపతి మోహన్, శనపతి సాయి , సీతశీనాయుడు,జమ్ము శివ పాల్గొన్నారు.

## త్వరలో పెళ్లి పీటలు ఎక్కబోతున్న రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, సంప్రదాయ పెళ్ళికొడుకు పసుపు దంచుతున్న మహిళాలు





**పాడేరు , పెన్ పవర్ , మార్చి 29:** అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ నివాసంలో రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ సంప్రదాయ పసుపు దంచే కార్యక్రమం ఘనంగా జరిగింది ఈ సందర్భంగా కిడారి బంధు మిత్రులు మహిళా అధిక సంఖ్యలో పాల్గొని పెళ్లికుమారుణ్ణిగా చేయడం జరిగింది కుటుంబ సభ్యులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని అంగరంగ వైభవంగా పసుపు దంచే కార్యక్రమం జరిగింది కిడారి కుటుంబంలో పెళ్లికళ రావడంతో సంతోషం వ్యక్తం చేసారు ఈ సందర్భంగా పెళ్లి మే 13వ తారీకు 2026న పాడేరు కేంద్రంలో పెళ్లి జరుగుతుంది కావున అందరు పాల్గొని ఆశీర్వాదించాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు గిడ్డి ఈశ్వరి, కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, సర్పంచులు బాకూరు వెంకటరమణ, రాజు పాండురంగా స్వామి, మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు,అండిభ సర్పంచ్ సత్యనారాయణ,, రవి కుమార్, మట్టం సర్పంచ్ శాంతి కుమారి, ముంచంగిపుట్టు మండల అధ్యక్షురాలు ,బుక్క రాజేంద్ర, హలో సీతారామరాజు జిల్లా విలేకరుల సేవా సంఘాల ప్రతినిధులు , టి .సునీల్ కుమార్ , టి .మహేశ్వరరావు తదితరులు కుటుంబ సభ్యులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జీకే వీధిలో ఘనంగా మట్టల ఆదివారం నిర్వహణ






**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,మార్చి 29:**జీకే వీధి మండలంలో క్రైస్తవులు అత్యంత భక్తిశ్రద్ధలతో మట్టల ఆదివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని స్థానిక నేతన్య క్రైస్తవ సంఘం ఆధ్వర్యంలో పాస్టర్ జాన్ మార్క్ నేతృత్వంలో కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా చిన్నారులు మట్టలు పట్టుకొని ఉత్సాహంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు, గీతాలు ఆలపిస్తూ భక్తులు ఆధ్యాత్మిక వాతావరణంలో పాల్గొన్నారు.మట్టలతో చేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సండే స్కూల్ టీచర్ శారద సహా విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ పేద ప్రజల కోసమే ఆవిర్భవించింది.



**హుకుంపేట పెన్ పవర్ మార్చి 29 :**తెలుగు దేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం లో హుకుంపేట మండలం క్లస్టర్ ఇంఛార్జ్ జన్ని మత్స్య రాజు అరకు నియోజకవర్గం హుకుంపేట మండలం బొడ్డపుట్టు పంచాయతీ దబ్బ గరువు గ్రామం లో 44 వ తెలుగు దేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకల ఘనంగా నిర్వహించారు .తెలుగు దేశం పార్టీ స్థాపించిన స్వర్గీయ నందమూరి తారక రామారావుకు తొలుత ఘన నివాళి అర్పించారు, అనంతరం తెలుగు దేశం పార్టీలో ఆయన చేసిన సేవలకు,పనులకు గుర్తుగా వినయవిధేయత క్రమశిక్షణ కలిగిన పార్టీని స్థాపించి పేదప్రజల గుండే లలో స్థిర స్థాయిగా నిలిచిపోయారు. అని ఆయన అన్నారు ఆయన సేవ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మీద మరియు తనయుడు శ్రీ నారా లోకేష్ మీద ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. హుకుంపేట మండలం క్లస్టర్ ఇంఛార్జ్ మరియు ఉత్తమ కార్యకర్త జన్ని మత్స్య రాజు దొర అన్నారు అంతేకాకుండా తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు పార్టీకి కంచుకోటగా పిలవబడే హుకుంపేట మండలం బొడ్డాపుట్టు పంచాయతీకి తెలుగుదేశం పార్టీ జెండా దిమ్మన ఆవిష్కరించడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి సర్పంచ్ పాడి అచ్చులమ్మ. టీడీపీ మాజీ ఎంపీటీసీ పాడి బాల్లన్న , వైస్ సర్పంచ్,సురడ,బోడన్న, గ్రామ కమిటీ అధ్యక్షుడు కొర్ర.చిట్టిబాబు,భూత్ ఇంఛార్జ్ వి, సాయికిరణ్, బి. పండు, వార్డు మెంబర్లు, చిట్టిబాబు, సాయి కిరణ్, నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు, స్వామి.బొంజుబాబు, బాలు, పాల్గొన్నారు.


## వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి. జిల్లా వైసీపీ ప్రచార అధ్యక్షులు వలి రెడ్డి.



**చీపురుపల్లి పెన్ పవర్ మార్చి 29 ..** ఈనెల 30న చీపురుపల్లి మండలం, కర్లాం గ్రామంలో ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార అధ్యక్షులు వలి రెడ్డి శ్రీనివాస్ నాయుడు కోరారు. కర్లాం గ్రామంలో రాగోలు జెమ్స్ హాస్పటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిభిరం నిర్వహిస్తున్నాం అని వివరించారు.

ఈ వైద్య శిభిరానికి ముఖ్య అతిధిగా డాక్టర్ బొత్స అనూష పాల్గొంటారని తెలిపారు. అదేవిధంగా వైస్సార్ మండల స్థాయి నాయకులు పాల్గొని ఈ వైద్య శిభిరం లో హార్ట్ కి సంబందించిన ఈసీజీ, 2ఁ ఎకో పరీక్షలు ఉచితంగా చేయించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ వైద్యశిభిరం లో గుండె సంబంధిత సమస్యలు, కేన్సర్ సమస్యలు,కంటి సంబందించిన సమస్యలు, స్త్రీల సంబంధిత సమస్యలు,కీళ్ళ సమస్యలు, అన్ని రకాల సాధారణ వ్యాధులకు అనుభవజ్ఞులు అయిన డాక్టర్స్ చే ఉచితంగా తనిఖీలు నిర్వహించి చికిత్సలు అందజేయబడుతుందని అన్నారు అదేవిధంగా మందులు కూడా అందిస్తారు అన్నారు. ఈ వైద్య శిభిరంలో చూపించుకున్న పెషేంట్ లకు వైద్యుల సూచనలు మేరకు ఆపరేషన్ లు జెమ్స్ హాస్పటల్ రాగోలు (శ్రీకాకుళం) వారిచే ఆరోగ్యశ్రీ ద్వారా అర్హులు అయిన వారికి ఉచితంగా ఆపరేషన్ లు చేస్తారని వివరించారు. ఈ సదవకాశాన్ని కర్లాం పంచాయతీ ప్రజలు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు తప్పకుండా హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్య సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు.

## పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుంది. ఎమ్మెల్యే కళా వెంకట్రావు.



**చీపురుపల్లి పెన్ పవర్ మార్చి 29** .పార్టీ కోసం పని చసే ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీలో తగిన గుర్తింపు లభిస్తుందని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చీపురుపల్లి మండల పరిషత్ కార్యాలయంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ కొరకు కృషి జరిపిన పలువురు కార్యకర్తలను ఆయన ప్రశంసించి సన్మానం చేశారు. మండలంలోని గొల్లల ములగాం గ్రామానికి చెందిన గడే సన్యాస అప్పలనాయుడు సేవలను ప్రశంసిస్తూ సాలవుతో సన్మానించి అభినందించారు. తెలుగుదేశం పార్టీలో ప్రతి కార్యకర్త పార్టీ అభివృద్ధి కొరకు పని చయాలని సూచించారు . తెలుగుదేశం పార్టీ అధిష్టానం పిలుపుమేరకు పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి కిమిడి మల్లిక్ నాయుడు, మాజీ శాసనసభ్యులు గద్దె బాబురావు , కే త్రిమూర్తుల రాజు, మండల పార్టీ అధ్యక్షులు రౌతు కామ నాయుడు, మాజీ డిస్కో చైర్మన్ దన్నాన రామచంద్రుడు ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, రౌతు నారాయణరావు , చీపురుపల్లి గరివిడి మెరకముర్ధం గుర్ల తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 29:**జీకే వీధి మండలంలో రింతాడ పంచాయితీ పరిధిలోని ఆసరాడ గ్రామంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. మొదట నందమూరి తారక రామారావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి జెండా ఆవిష్కరించారు. అనంతరం పార్టీ సీనియర్ కార్యకర్తలు, మహిళలకు సాలువాలు, చీరలు అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ జీసీసీ చైర్మన్ ఎం.వి.వి.ఎస్. ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు పోత్తూరు కొండలరావు,పిఎసిఎస్ చైర్మన్ మొట్టడం నూకరాజు,దేవర పల్లి సర్పంచ్ సిరిబాల బుజ్జిబాబు, మండల ఉపాధ్యక్షుడు పాడి శ్రీనివాస్‌రావు, ఆర్గనైజేషన్ సెక్రటరీ మొట్టడం వి.వి.ఎస్.ఎన్. ప్రసాద్, చింతపల్లి మార్కెట్ డైరెక్టర్ మొట్టడం శరభన్నదొర, పార్టీ సీనియర్ నాయకులు మొట్టడం రామకృష్ణ, పాంగి రాజారావు,ముర్ల కోటేశ్వరరావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు లకే రామారావు తదితరులు పాల్గొన్నారు.అలాగే రింతాడ పంచాయతీకి చెందిన సీనియర్ కార్యకర్తలు కిల్లో సింహాచలం, సాగిన రంగారావు, తగ్గి శ్రీరాములు మరియు మహిళా కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని నాయకులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## పెద్దజడుమూరులో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మార్చి29:** గూడెం కొత్త వీధి మండలం సంకాడ పంచాయతీ పరిధిలోని పెద్దజడుమూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ (టిడిపి) 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ టిడిపి కమిటీ అధ్యక్షుడు దేశగిరి గోవిందరావు సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ గిరిజనులు, బడుగు బలహీన వర్గాల అభ్యుదయం కోసం తెలుగుదేశం పార్టీ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ మామిడి చంటిబాబు, బూత్ ఇంచార్జ్, పేసా గ్రామ కమిటీ కార్యదర్శి సడ్డ బుజ్జి పాడల్ తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీస్ శాఖ క్రికెట్ బెట్టింగ్‌పై జిల్లా ఎస్పీ గారి కఠిన హెచ్చరిక యువత, తల్లిదండ్రులకు ముఖ్య సూచనలు



- సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో మీ భవిష్యత్తును ప్రమాదంలో పెట్టొద్దు"
- జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ ఐ పి ఎస్.

**పాడేరు, పెన్ పవర్, మార్చి 29:** ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ మ్యాచ్‌ల దృష్ట్యా, అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ క్రికెట్ బెట్టింగ్ కార్యకలాపాలపై కఠిన హెచ్చరిక జారీ చేశారు. జిల్లాలో ఎటువంటి బెట్టింగ్ కార్యకలాపాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

జిల్లా వ్యాప్తంగా బెట్టింగ్ నిర్వాహకులు, ఏజెంట్లు, ఆన్‌లైన్ బుకీలపై నిఘా ఉంచేందుకు ప్రత్యేక పోలీస్ బృందాలు ఏర్పాటు చేయబడ్డాయి. బెట్టింగ్ నిర్వహించడం, ప్రోత్సహించడం లేదా పాల్గొనడం వంటి చర్యల్లో పాల్గొన్న ఎవరైనా ఆంధ్రప్రదేశ్ గేమింగ్ చట్టం ప్రకారం కఠినంగా శిక్షించబడతారు.

దేశవ్యాప్తంగా ఇటీవల వెలుగులోకి వచ్చిన ఘటనలు ఆన్‌లైన్ బెట్టింగ్ ఎంత ప్రమాదకరమో స్పష్టం చేస్తున్నాయి: ₹23,000 కోట్ల విలువైన అక్రమ ఆన్‌లైన్ బెట్టింగ్ నెట్‌వర్క్‌పై దర్యాప్తు కొనసాగుతోంది.

₹26 కోట్ల ఆన్‌లైన్ బెట్టింగ్ మోసం కేసులో బాధితులు సోషల్ మీడియా ప్రకటనల ద్వారా మోసపోయి భారీగా నష్టపోయారు.

బెట్టింగ్ కారణంగా అప్పుల బారిన పడి, దేశవ్యాప్తంగా 1,400 కంటే ఎక్కువ కేసులు, అనేక ఆత్మహత్యలు నమోదయ్యాయి.

పలు రాష్ట్రాల్లో పోలీస్‌లు బెట్టింగ్ గ్యాంగ్‌లను అరెస్ట్ చేసి, నగదు, మొబైల్ ఫోన్లు, డిజిటల్ ఆధారాలను స్వాధీనం చేసుకుంటున్నారు.

ఈ ఘటనలు బెట్టింగ్ అనేది సరదా వినోదం కాదని, అది సంఘటిత నేరాలు, ఆర్థిక మోసాలు మరియు దోపిడీతో సంబంధం కలిగి ఉందని స్పష్టం చేస్తున్నాయి.

యువత అక్రమ బెట్టింగ్ యాప్స్, వెబ్‌సైట్లకు ఆకర్షితులవకుండా జాగ్రత్త పడాలి. తక్షణ డబ్బు వాగ్దానాలు చేసే ఈ ప్లాట్‌ఫార్మ్‌లు మోసం, మానిప్యులేషన్, వ్యసనానికి దారితీస్తాయి. ఇది తీవ్రమైన ఆర్థిక నష్టం మరియు చట్టపరమైన సమస్యలకు కారణమవుతుంది.

తల్లిదండ్రులు తమ పిల్లల మొబైల్ వినియోగం, ఆన్‌లైన్ యాప్స్, సోషల్ మీడియా కార్యకలాపాలపై ప్రత్యేకంగా నిఘా ఉంచాలి. ఎందుకంటే అనేక బెట్టింగ్ ప్లాట్‌ఫార్మ్‌లు గుప్త లింకులు, ప్రకటనల ద్వారా చేరువ అవుతున్నాయి.

క్రీడలను జూదంగా మార్చడం ఆర్థిక నష్టానికి, కుటుంబ స్థిరత్వం దెబ్బతినడానికి దారితీస్తుంది అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ తెలిపారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## ఉత్తమ బూత్ కన్వీనర్ గా సుర్ల నాగ సత్యనారాయణ....



**నాతవరం పెన్ పవర్ (మార్చి 29):** మండల కేంద్రమైన నాతవరం గ్రామ పంచాయతీకి చెందిన సుర్ల నాగ సత్యనారాయణ జరిగిన గత అసెంబ్లీ ఎన్నికలలో బూత్ కన్వీనర్ గా 83వ బూత్ లో ఎక్కువ ఓట్లు మెజార్టీ రావడానికి కృషి చేసినందుకు, అలాగే పార్టీ సభ్యత్వాలు పంచాయతీలో ఎక్కువ చేసినందుకు గాను పార్టీ గుర్తించి ఆదివారం నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, యువనేత రాజేష్,తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ , మండల పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ ఆధ్వర్యంలో చింతకాయల విజయ్ చేతుల మీదుగా ఉత్తమ బూత్ కన్వీనర్ గా శాలువ కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సుర్ల సత్యనారాయణ మాట్లాడుతూ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, యువనేత చింతకాయల రాజేష్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ పార్టీ శ్రేయస్సు కోసమే నిరంతరము పనిచెసి, పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తానని ఆయన అన్నారు.

## రెండో రోజు వైద్య పరీక్షలకు 20 మంది హాజరు



**విజయనగరం టౌన్, పెన్ పవర్ మార్చ్ 29:** జర్నలిస్టులకు వైద్య ఆరోగ్య పరీక్షలు రెండో రోజు కూడా కొనసాగాయి. జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో స్థానిక తిరుమల మెడికవర్ ఆసుపత్రిలో ఆదివారం జరిగిన వైద్య పరీక్షలకు మొత్తం 20 మంది హాజరయి, వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం వీరికి జనరల్ ఫిజీషియన్ డాక్టర్ బి. రాజేష్ పల్లంరాజు ఆరోగ్య తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి పి.గోవిందరాజులు, తిరుమల మెడికవర్ ఎండీ డాక్టర్ తిరుమల ప్రసాద్, మెడికవర్ సెంటర్ హెడ్ పవన్ కుమార్, ఇతర అధికారులు పర్యవేక్షించారు.

## రాజకీయాల్లో చారిత్రక మలుపు తిప్పిన టిడిపి ఆవిర్భావం.

మండల కేంద్రంలో ఘనంగా తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ వేడుకలు.





**చింతపల్లి పెన్ పవర్ మార్చి 29.** తెలుగువారి ఆత్మగౌరవ ప్రత్యేక కు నిదర్శనం తెలుగుదేశం పార్టీ అని అరకు పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ చల్లంగి జ్ఞానేశ్వరి అన్నారు. ఆదివారం స్థానిక పాత బస్టాండ్ కూడలిలో ఉన్న తెలుగుదేశం పార్టీ ఆవిష్కర్త స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారి ఖ్యాతిని చాటి చెప్పిందన్నారు. 1982 మార్చి 29న స్వర్గీయ ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని నాటినుండి నేటి వరకు 44 సంవత్సరాలు తెలుగు ప్రజల జీవన స్రవంతిలో భాగమై అభివృద్ధికి చిరునామాగా నిలిచిందన్నారు. పేదల కన్నీళ్లను తుడిచి విజన్ ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకుడు నారా లోకేష్ నాయకత్వంలో నవ్యాంధ్ర స్వర్ణాంధ్ర నిర్మాణానికి బాటలు వేసిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందన్నారు. తెలుగువారి ఆత్మవిశ్వాసానికి విశ్వవ్యాప్తం చేస్తూ సాగుతున్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. అట్టడుగున ఉన్న పేదవారికి కూడా సంక్షేమ ఫలాలు అందించాలనే తపనతో తెలుగుదేశం పార్టీ కొనసాగుతుందన్నారు. ఈరోజు అమరావతి నిర్మాణంలో నవ్యాంధ్రను ప్రపంచ పటంలో అత్యద్భుత రాష్ట్రంగా ప్రపంచ పటంలో నిలపడం ఒక్క తెలుగుదేశం పార్టీకే సాధ్యపడిందన్నారు. అనంతరం కేకులు కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు, టిడిపి సీనియర్ నాయకులు చల్లంగి లక్ష్మణరావు, చింతపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు రీమల ఆనందరావు, పిఏసిఏస్ చైర్పర్సన్ గేమిలి అబ్బాయి నాయుడు, ఏఎంసీ చైర్మన్ కిలో ఊర్మిళ, ఏఎంసీ డైరెక్టర్స్ పెదిరెడ్ల బేతాళు డు, చింతాడ చిన్న, చెన్నకేశవ, టిడిపి నాయకులు ఉత్తర సతీష్, లక్ష్మణ్, మహేంద్ర, గోసిరెడ్డి సోమేశ్, మామిడి రాజబాబు, త్రినాథ్, రమణ, బోనంగి సోమలింగం, సుదర్శన్, సురేష్, వంతల లక్ష్మణ్, గాంధీ పడాల, గోవింద్, ముత్యం, చిన్న బాబు, కోటి, మర్రిమంగుల అప్పారావు, టిడిపి నాయకులు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.

## నేడు పిజిఆర్ఎస్ రద్దు

- జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విజయనగరం. మార్చ్ 29:** జిల్లాలో కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రతి సోమవారం నిర్వహించబడే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమము రేపు 30వ తేదీన రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి ప్రకటించారు. అదే రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఇన్‌చార్జ్ మరియు హోమ్ మినిష్టర్ శ్రీమతి వంగలపూడి అనిత అధ్యక్షతన నిర్వహించబడే బడ్జెట్ అవుట్‌రీచ్ 2026-2027 సమీక్ష , డిస్ట్రిక్ట్ రివ్యూ కమిటీ (డి.ఆర్.సి) సమావేశం, పీ4 కార్యక్రమం జరుగనున్నందున, మరియు జాతీయ ఎస్.టి కమిషన్ సభ్యులు జె. హుస్సేన్ పర్యటనల నేపథ్యంలో పీజీఆర్ఎస్‌ను రద్దు చేసినట్లు కలెక్టర్ వివరించారు.

ఈ నేపథ్యంలో ఫిర్యాదు దారులు వ్యయ ప్రయాసలు పడి రేపటి పీజీఆర్ఎస్‌కు హాజరు కావద్దని కలెక్టర్ గారు విజ్ఞప్తి చేశారు. అయితే, తదుపరి వారం నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమం యథావిధిగా జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేసారు.

## రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం 44వ ఆవిర్భావ దినోత్సవం..

ఎస్టీ సెల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ సాగర సుబ్బారావుకు మరియు అరకు నియోజకవర్గం పరిశీలకులు శివరామకృష్ణలకు దొన్నుదొర సన్మానం



**హుకుంపేట పెన్ పవర్ మార్చి 28.** రాష్ట్రవ్యాప్తంగా 44వ తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవం వేడుకలను తెలుగుదేశం నాయకులు ఘనంగా నిర్వహించారు అంతేకాకుండా తెలుగుదేశం పార్టీ అధిష్టానం మేరకు రాష్ట్ర ఎస్టీ సెల్ సాగర సుబ్బారావుకు విజయనగరం ఆర్టీసీ రీజినల్ ఛైర్మెన్ మరియు అరకు నియోజకవర్గ తెలుగుదేశం ఇన్చార్జ్ సియ్యారి దొన్నుదొర సన్మానం చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు పాటు పడుతున్న ప్రతి కార్యకర్తను తెలుగుదేశం పార్టీ గుర్తు పెట్టుకుంటుందని ప్రతి ఒక్కరిని ప్రత్యేక స్థాయిలో నిలబెడుతుందని అన్నారు అలాగే పార్టీ బలోపేతానికి ప్రతి ఒక కార్యకర్త కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తను తెలుగుదేశం పార్టీ గుర్తుంచుకుంటుందని ఆయన ఈ సందర్భంగా అన్నారు అరకు నియోజకవర్గం పరిశీలకులు శివరామకృష్ణరాజు రాష్ట్రా ఎస్టీ సెల్ ఆర్గనైజేషన్ సెక్రెటరీసాగర సుబ్బారావులను సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం కార్యకర్తలు అభిమానులు పాలుపంచుకున్నారు

## ఎన్టీఆర్ ఆశయాల దిశగా టిడిపి పయనం మండల కేంద్రంలో వేడుకలు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 29:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల టిడిపి అధ్యక్షుడు పోత్తూరు కొండలరావు,టిడిపి ప్రధాన కార్యదర్శి ఎంపీటీసీ పసుపులేటి నాగమణి అధ్యక్షతన జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన గిరిజన వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. అలాగే పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఆశయ సాధన కోసం కట్టుబడి పనిచేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పసుపులేటి నాగమణి, మాజీ జెడ్పిటిసి గంట నలిని కృష్ణ, మండల తెలుగు యువత అధ్యక్షుడు ముర్ల కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్‌లు కంకిపట్టి నారాయణమ్మ, పసుపులేటి రామకృష్ణ, కొర్ర బలరాం, సీనియర్ నాయకులు వండలం బాలయ్య, ముక్కలు మహేష్, నడేల వెంకటలక్ష్మి, జుర్ర గంగరాజు, కొర్ర రాంబాబు, టీఎన్ఎస్ఎఫ్ నాయకురాలు ముక్కలి కళ్యాణి, యూనిట్ ఇంచార్జ్‌లు గుంట బుజ్జి బాబు, మురళీ భూపతి రాజు తదితరులు పాల్గొన్నారు.

## చింతల వీధి మరియు బంధ వీధి విద్యుత్ సమస్యలకు చెక్.

హుకుంపేట పంచాయితీ చింతల వీధి గ్రామం బంధ వీధి, మధ్య వీధిలో విద్యుత్ కొరతకు శాశ్వత పరిష్కారం.



**హుకుంపేట పెన్ పవర్ మార్చి 29:** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం హుకుంపేట పంచాయితీ డీ. చింతల వీధి లో బంధ వీధి మరియు మధ్య వీధికి గత కొన్ని సంవత్సరాల క్రితం నుండి విద్యుత్ కొరత వలన బంధవీధి, మధ్యవీధి లో ఉన్న ప్రజలు ఇబ్బంది పడుతున్నారు అని సర్పంచ్ కు తెలపగా. ఆమె ప్రజలు పిర్యాదు మేరకు ఎలక్ట్రికల్ ఏ ఈ కి తెలియజేయటం ద్వారా 2 వీధిలు కు 2 సింగల్ పేస్ డీటీఆర్ ల ను ఏర్పాటు చేశారు అని,ఇప్పుడు మధ్యవీధి,మరియు బంధవీధి లకు విద్యుత్ సమస్య శాశ్వతం గా పరిష్కారం అయింది అని సర్పంచ్ సమిడ వెంకట పూర్ణిమ తెలిపారు. సమస్య ను తెలియపరిచాగానే స్పందించి విద్యుత్ సమస్య తీర్చిన ఎలక్ట్రికల్ ఏ ఈ కు లైన్ మాన్ ల కు సర్పంచ్ పూర్ణిమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ సమిడ. వెంకట పూర్ణిమ, పేసా కమిటీ సభ్యులు బదనాయిని వీర్రాజు, వార్డ్ మెంబెర్ బాలన్న, లైన్ మాన్ లు లకే. గోపాల్, ఒంజే. ఈశ్వర్ రావ్,సంబె. సన్యాసి రావ్, అర్లబు.ప్రసాద్,చిన్నయ్య టీచర్,గ్రామస్తులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సీపట్నంలో ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**నర్సీపట్నం, పెన్ పవర్ (మార్చి 28) :** నర్సీపట్నం నియోజకవర్గ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో ముందుగా ఎన్టీఆర్ స్టేడియంలోని స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జూమ్ మీటింగ్ ద్వారా పార్టీ ప్రధాన కార్యాలయంతో అనుసంధానమై, అక్కడి విశేషాలను భారీ ఎల్ఈడి స్క్రీన్ ద్వారా కార్యకర్తలకు ప్రదర్శించారు. అనంతరం జరిగిన సభలో విజయ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఇప్పుడు 'టీడీపీ 3.0' వెర్షన్‌లోకి అడుగుపెట్టిందని, మొదటి వెర్షన్ ఎన్టీఆర్, రెండో వెర్షన్ చంద్రబాబు అయితే, మూడో వెర్షన్ లోకేష్ నాయకత్వంలో యువతకు, సాంకేతికతకు పెద్దపీట వేస్తోందని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అమరావతిని చట్టబద్ధమైన రాజధానిగా అసెంబ్లీలో తీర్మానం చేసిన చారిత్రాత్మక సమయంలో, నర్సీపట్నం బిడ్డ అయ్యన్నపాత్రుడు స్పీకర్ స్థానంలో ఉండటం ఈ ప్రాంతానికే గర్వకారణమని కొనియాడారు. 44 ఏళ్లుగా పార్టీ జెండాను నమ్ముకుని, ఎక్కడా అవినీతికి తావులేకుండా, నిఖార్సైన రాజకీయాలు చేయడం అయ్యన్నపాత్రుడుకు మాత్రమే సాధ్యమైందని అన్నారు. ఆయన కృషి వల్లే ఈ 21 నెలల్లోనే నియోజకవర్గానికి రూ. 426 కోట్ల అభివృద్ధి నిధులు వచ్చాయని వివరించారు. కార్యకర్తలే పార్టీకి ప్రాణమని, కష్టపడే ప్రతి కార్యకర్తను చంద్రబాబునాయుడు నేరుగా డాష్‌బోర్డ్ ద్వారా గమనిస్తున్నారని, భవిష్యత్తులో వారికి తగిన గుర్తింపు ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం నియోజకవర్గంలో పార్టీకి కష్టపడిన కార్యకర్తలకు విజయ్ శాలువాతో సత్కరించారు. పార్టీని నమ్ముకున్న వారికి ఎప్పుడు తోడుగా అండగా ఉంటామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ పట్టణ అధ్యక్షులు చింతకాయల రాజేష్, జడ్పిటిసి సుకల రమణమ్మ, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు మరియు పట్టణ టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్యపై జెడ్పీ సర్వసభ్య సమావేశంలో గళం వినిపించిన చింతపల్లి జెడ్పిటిసి సభ్యులు పోతురాజు బాలయ్య.



**చింతపల్లి పెన్ పవర్ మార్చి 29.** నిన్న నిర్వహించిన జెడ్పీ సర్వసభ్య సమావేశంలో గిరిజన ప్రాంతాల సమస్యలపై జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య గళం విప్పారు. ముఖ్యంగా మండలంలో తీవ్రమవుతున్న మంచినీటి సమస్యపై అధికారులను నిలదీశారు.

అన్నవరం దరి కుమ్మరియొంచుల నుంచి చింతపల్లి వరకు రూ.22 కోట్ల వ్యయంతో చేపడుతున్న మంచినీటి సరఫరా ప్రాజెక్టు ఎప్పుడు పూర్తి చేస్తారని ప్రశ్నించారు. మండలంలో మంచినీటి కొరత అధికంగా ఉన్నప్పటికీ సమస్య పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు.

చింతపల్లి పరిధిలోని చాడీపేటలో రూ.10 లక్షల జెడ్పీ నిధులు కేటాయించినప్పటికీ నెలలు గడిచినా పనులు పూర్తి కాలేదని తెలిపారు. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సభాముఖంగా ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే చాడీపేట వాసులకు మంచినీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అలాగే ఏప్రిల్ 14 నుంచి 17 వరకు జరిగే ముత్యాలమ్మ అమ్మవారి జాతర సందర్భంగా రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు రానున్న నేపథ్యంలో నీటి అవసరం పెరుగుతుందని పేర్కొన్నారు. ఆ సమయంలో తాత్కాలిక నీటి ట్యాంకులు ఏర్పాటు చేసి సరఫరా చేయాలని కలెక్టర్‌ను కోరగా, ఆయన స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా ఎంజీఎన్ఆర్జీసీ పనుల్లో జరుగుతున్న అవినీతిపై కూడా బాలయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకుని, దుర్వినియోగమైన నిధులను రికవరీ చేయాలని డిమాండ్ చేశారు.

మండలంలో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న వందపడకల ఆసుపత్రి నిర్మాణంపై ప్రశ్నించగా, ఈ ఏడాది డిసెంబర్‌లోగా పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు.

ఇక కొయ్యూరు మండలంలో కాకరపాడు నుంచి కొయ్యూరు వరకు ఉన్న ఆర్అండ్‌బీ రహదారి దయనీయ స్థితిలో ఉందని, వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. విద్యుత్, ఆరోగ్య రంగాలకు సంబంధించిన పలు సమస్యలను కూడా సభ దృష్టికి తీసుకువచ్చారు.

# తెలుగువారి ఆత్మగౌరవ నినాదం,,





- 13 వ వార్డులో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం
- వార్డ్ టిడిపి కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ
- స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసిన నాయకులు

**విశాఖ తూర్పు, పెన్ పవర్, మార్చి 29:** టిడిపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 13 వ వార్డులో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు ఆధ్వర్యంలో వార్డు మాజీ కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలు సెక్టార్ 4, వెర్నిదుర్గా నగర్ వద్ద గల స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వార్డు కార్యాలయం వద్ద నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో టిడిపి జెండా ఎగరవేసి సమైక్యతను చాటుకున్నారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. సందర్భంగా వార్డు అధ్యక్షులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఇప్పటివరకు తెలుగుదేశం పార్టీ పాలనలో అనేక సంస్కరణలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. వార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాలు కార్పొరేటర్ కెల్లా సునీత హయాములో జరిగాయని, ఎమ్మెల్యే జీవీఎంసీ నిధులతో వార్డు అభివృద్ధికి తోడ్పడ్డారని అన్నారు. వార్డ్ మాజీ కార్పొరేటర్ కెల్లా సునీత మాట్లాడుతూ పార్టీ ప్రతిష్టకు ఐక్యంగా అందుకు పాటుపడాలని, ఆదర్శనీయుడు ఆదర్శమూర్తి స్వర్గీయ ఎన్టీఆర్ రామారావు ఆశయ సాధనకు అందరూ పాటుపడాలన్నారు. లక్ష్మీనగర్, రామకృష్ణాపురం, శ్రీకృష్ణాపురం, జె ఎన్ ఎన్ యు ఆర్ ఎం కాలనీ, పైనాపిల్ కాలనీ, ఎస్ ఎస్ ఎన్ నగర్ ప్రాంతాలలో గల ఎన్టీఆర్ విగ్రహాలకు స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి, టిడిపి జెండా ఎగరవేశారు. కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ కమిటీ అధికార ప్రతినిధి పొత్రకండ ధర్మారావు, వార్డు ప్రధాన కార్యదర్శి బాలస్వామి, సీనియర్ నాయకురాలు వరలక్ష్మి, విశాఖ ఎస్సి సెల్ అధ్యక్షులు నూకరాజు మరియు వార్డు అనుబంధ కమిటీల అధ్యక్షులు, కార్యదర్శులు, మెంబర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## రాజకీయ కురుక్షేత్రంలో అజేయుడు ఎన్టీఆర్





- ముంచంగిపుట్టులో ఘనంగా టిడిపి 44 వ ఆవిర్భావ దినోత్సవం
- అవిర్భావ దినోత్సవం సందర్భంగా టీడీపీ జెండాను ఆవిష్కరించిన నేతలు.
- ముంచంగిపుట్టు మండల టీడీపీ అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ సంధ్య, టీడీపీ నేతలు.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మార్చి 29.** రాజకీయ కురుక్షేత్రంలో అజేయుడు ఎన్టీఆర్ అనీ, తెలుగువారి ఆత్మగౌరవానీ ఎన్టీఆర్ నిలబెట్టారని టిడిపి నేతలు అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగిపుట్టు మండల కేంద్రం నాలుగు రోడ్ల కూడలి వద్ద మండల టీడీపీ అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ సంధ్య ఆధ్వర్యంలో టీడీపీ పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మహానేత నందమూరి తారకరామారావును స్మరించుకుంటూ టిడిపి జెండాను మండల అధ్యక్షురాలు సంధ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ తెలుగువారి ఆత్మ గౌరవాన్ని దశదిశలా చాటుతూ సమాజంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం పోరాడరన్నారు. సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో తెలుగుదేశం పార్టీని, మహానేత స్వర్గీయ నందమూరి తారకరామారావు స్థాపించారన్నారు. పేదల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు కిలో రెండు రూపాయలకె బియ్యం, సామాజిక భద్రతా పింఛన్లు, పక్కా ఇళ్ల నిర్మాణం, రైతులకు ఉచిత విద్యుత్, మండల వ్యవస్థతో స్థానిక స్వపరిపాలన, ఆడబిడ్డలకు ఆస్తిలో హక్కు, రాయలసీమకు సాగు, తాగునీటి ప్రాజెక్టులు లాంటి అనితరసాధ్యమైన సంక్షేమ అభివృద్ధి పథకాలతో చరిత్ర గతిని మార్చిన ఆ మహనీయుడు ఎన్టీఆర్ విజయవంతంగా అమలు చేశారన్నారు. ఎన్టీఆర్ కారణజన్ముడని, యుగపురుషుడు, పేదల పెన్నిధి, సినీ వినీలాకాశంలో ధృవతారగా వెలిగి, తరతరాల చరిత్రను తిరగరాసిన ధీరోదాత్తుడన్నారు. ఆయన వేసిన బాట అనుసరణీయమన్నారు. అదేవిధంగా పనసపుట్టు పంచాయితీ, కడుతుల జంక్షన్ వద్ద టిడిపి నేతలు రామదాసు, లోక్కిరాం, గంగాధరం టిడిపి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలలో ముంచంగిపుట్టు మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి కొంతేరి జగత్రాయ్, అరకు పార్లమెంట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పాంగి కామేష్, అరకు పార్లమెంట్ ఆర్గనైజేషన్ మాజీ సెక్రటరీ పాంగి శాస్త్రి బాబు, మండల మాజీ అధ్యక్షులు కిల్లో బలరాం, అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ రాణాసింగి నిలకంఠం పాత్రో, తెలుగు రైతు అధ్యక్షులు వనుగు రామూర్తి, సర్పంచ్ వి లక్ష్మణ్, మహిళా అధ్యక్షురాలు రత్నమ్మ, సినియర్ నాయకులు కిరసాని లైకోన్, మండల ఆర్గనైజేషన్ సెక్రటరీ మండి ప్రభాకర్, టీఎన్టియు కార్యదర్శి రఘునాథ్, క్లస్టర్ ఇంచార్జ్ లు మజ్జి చిన్ని, బి రామారావు, పంచాయతీ కార్యదర్శి బి గోపాల్, గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు మాచ్చేరాజు, మండల సోషల్ మీడియా కన్వీనర్ చెట్టి నవీన్ కుమార్, తెలుగు యువత ఉప అధ్యక్షులు కిల్లో సూర్య, యూనిట్ ఇంచార్జ్ కొండసీమ సింహాచలం, బూత్ ఇంచార్జి బలరాం, గ్రామ అధ్యక్షులు ముక్కి గోపాల్ రావు, యూనిట్ ఇంచార్జ్ ప్రమోద్, పల్లుల మల్లన్న, ప్రసాద్, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం అభివృద్ధే లక్ష్యంగా టిడిపి పయనం

దేవరపల్లి సర్పంచ్ సిరిబాల బుజ్జిబాబు



**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, మార్చి 29:** ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా సంక్షేమంఅభివృద్ధికి సమ ప్రాధాన్యత ఇస్తూ ప్రజా సేవలో ముందంజలో ఉన్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని దేవరపల్లి సర్పంచ్ సిరి బాల బుజ్జిబాబు పేర్కొన్నారు. దేవరపల్లి పంచాయతీ కేంద్రంలో ఆయన ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వినయం శాంతి దైవభక్తి సాదృశ్యం మట్టల ఆదివారం

భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా పవిత్ర దినం మట్టల ఆదివారం వేడుక





**విశాఖ తూర్పు, పెన్ పవర్, మార్చి 29:** ఏసుక్రీస్తు యెరూషలేము నగరంలోనికి విజయం సూచికంగా ప్రవేశించిన రోజు గుర్తుగా క్రైస్తవులు మట్టల ఆదివారం జరుపుకుంటారు. ఈరోజు నుండి పవిత్ర వారం ప్రారంభమవుతుంది భక్తులు చర్చిలకు తాటి ఆకులతో లేదా ఈత, ఖర్జూరపు మట్టలతో ప్రార్ధనలను నిర్వహిస్తారు. యేసు త్యాగం వినయం శాంతి సందేశాలను ఈరోజు గుర్తు చేస్తుందని దానికి గుర్తుగా మట్టల ఆదివారం నిర్వహించామని బిషప్ డాక్టర్ మైకల్ దత్, తెలిపారు.

ఆరిలోవ మైఖేల్ దత్ చర్చ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఆరిలోవ పరిసర ప్రాంతాల్లో ప్రజలకు శాంతి సందేశం తెలియపరుస్తూ దేవుని మహిమ పరుస్తూ పురవీధులలో సంఘ సభ్యులు విశ్వాసులతో ర్యాలీ నిర్వహించారు.

## టిడిపి బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి....





**టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు పైల సూరిబాబు.......**

**నాతవరం, పెన్ పవర్ (మార్చి 29):** తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు పైల సూరిబాబు అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన నాతవరంలో టిడిపి 44 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా మెయిన్ రోడ్ లో గల జెండా దిమ్మ వద్ద జెండా ఆవిష్కరించి, స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సూరిబాబు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధే లక్ష్యంగా ప్రతి ఒక్కరు నిరంతరం కృషి చేయాలని, సమన్వయంతో పనిచేయాలని ఆయన తెలియజేశారు. అనంతరం పార్టీ కార్యాలయం వద్ద సుమారు నాలుగు దశాబ్దాల పాటు సుదీర్ఘంగా తెలుగుదేశం పార్టీకి సేవలు అందించిన సీనియర్ కార్యకర్తలైన అంకంరెడ్డి వరహాల దొర, మార్తి అచ్చయ్య, పైల పాము తల్లితో సహా 22 మందికి సీనియర్ నాయకులైన పారుపల్లి కొండబాబు, నేతల విజయ్ కుమార్, పీఏసీగా అధ్యక్షులు అప్పిరెడ్డి మాణిక్యం, యర్రా కాశి, పినిరెడ్డి పండు, శెట్టి లోవ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ కార్యకర్తలు మువ్వల దేముడు, అంకిరెడ్డి కొండబాబు, పైల రాము నాయుడు, తాండవ డిసి మెంబర్ పారుపల్లి దాసు, మాజీ పిఏసియస్ అధ్యక్షులు శెట్టి సత్యనారాయణ, మండల రైతు అధ్యక్షులు జీవిరెడ్డి రాజుబాబు, మండల ఐ.టిడిపి కన్వీనర్ శెట్టి గోపి, మండల యస్.సి సెల్ అధ్యక్షుడు లంక కోటయ్య, ఇటంశెట్టి సీతారాం, గొల్లు లోవరాజు, అంకిరెడ్డి శివ, అంకిరెడ్డి బాబు, బంగారు సూరిబాబు, చింతకాయల శ్రీను, పినిరెడ్డి శ్రీను, శెట్టి నానాజీ, మువ్వల స్వామి, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# అరకులోయలో టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుక


**అరకులోయ పెన్ పవర్ 29:**అల్లూరి సీతారామరాజు జిల్లా,అరకు లోయ మండల కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ (టీడీపీ) 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.టీడీపీ పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ అధిష్టానం పార్టీకి విశేష సేవలందించిన నేతలను ప్రత్యేకంగా సన్మానించారు. టిడిపి యూనిట్ ఇంచార్జి, వార్డు సభ్యులు వంతల డేవిడ్, అరకు నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి, క్లస్టర్ ఇంచార్జి ధనాయింకి రమేష్ వంటి నేతలు గతంలో వైసీపీ పాలనలో ఎదురైన సవాళ్లను అధిగమిస్తూ పార్టీ బలోపేతానికి చేసిన కృషికి గుర్తింపుగా సత్కారమొచ్చారు.పార్టీ అధిష్టానం వారి సేవలను గుర్తించి ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించింది. అరకు టీడీపీ ఇంచార్జి, ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ సియ్యారి దొన్ను దొర పుష్పగుచ్ఛాలు, శాలువులతో నాయకులను ఘనంగా సత్కరించారు.సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, పార్టీ అభివృద్ధి, ప్రజలతో అనుసంధానం, ఎన్నికల సమయంలో సమర్థవంతమైన నిర్వహణలో తమ నిబద్ధత ప్రశంసనీయమని తెలిపారు. భవిష్యత్తులో కూడా పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి కొనసాగిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అరకు నియోజకవర్గ మార్కెటింగ్ చైర్మన్ బొరిబొరి లక్ష్మి, అరకువేలి మండల ప్రెసిడెంట్ లోకోయి మహదేవ్, పెద్దలబుడు పంచాయతీ సర్పంచ్ పెట్టేలి దాసుబాబు, ఎక్స్ మండల అధ్యక్షుడు శెట్టి బాబురావు, హుకుంపేట మండల జడ్పిటిసి సుబ్బారావు, పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,




03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి


## అల్లూరి మన్యంలో అరుదైన శిఖర సర్ప గద్ద ప్రత్యక్షం





**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, మార్చి 29**: అండమాన్‌నికోబార్ దీవులు, అమెజాన్ అడవుల్లో సంచరించే అరుదైన శిఖర సర్ప గద్ద అల్లూరి మన్యంలో ప్రత్యక్షంగా కనిపించింది. గూడెంకొత్తవీధి మండలం జర్రెల పంచాయతీ నిట్టమామిడిపాలెం గ్రామంలోని పంటపొలాల్లో ఆదివారం ఉదయం స్థానికులు గద్దను గుర్తించారు.వేల మైళ్ళ దూరం నుంచి ఎగురుతూ అలసి పొలంలో పడిపోయినట్లు గిరిజనులు అభిప్రాయపడ్డారు. పొలంలో పడిపోయి ఆపదలో ఉన్న గద్దను స్థానికులు అడపా పృథ్వీ, ధనుంజయ్‌లు చేరదీసి రక్షించారు.ఈ విషయాన్ని భారతీయ ఆదివాసుల సమాఖ్య ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షుడు గడుతూరి రామ్ గోపాల్ దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. స్థానిక గిరిజనులు ఆ గద్దను అటవీ శాఖకు అప్పగిస్తామని తెలిపారు.

## తృటిలో తప్పిన పెద్ద ప్రమాదం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 29**: జీకే వీధి మండలం దారకొండ పంచాయతీ పేట్రాయి గ్రామానికి చెందిన పల్లి బోయి. సుబ్బారావుకు ఆదివారం పెద్ద ప్రమాదం తప్పింది.వివరాల ప్రకారం, గిరిజనులు సాంప్రదాయంగా జరుపుకునే ఇటీమ్ పండగ సందర్భంగా చిన్న చిన్న జాగ్రత్తలలో కొందరు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ప్రమాదానికి దారి తీశాయి. ఆదివారం సుబ్బారావు రేషను సరుకుల కోసం దారకొండకు వెళ్ళాడు. తిరిగి ప్రయాణంలో, తోట నగరం గ్రామం దగ్గర కొన్ని వ్యక్తులు రోడ్డుకు అడ్డంగా రెండు కర్రలు మరియు సన్నని ప్లాస్టిక్ తాడ్లను కట్టిపెట్టారు. ఎండ ఎక్కువగా ఉండటంతో వారు చెట్టు కింద కూర్చున్నారు. సుబ్బారావు ఆ మార్గంలో వేగంగా వెళ్తూ, అడ్డంకి లేనట్టు అనుకుని వెళ్లిన సమయంలో, సన్నని ప్లాస్టిక్ తాడు మెడకు తగిలి ఆయన బైక్ అదుపుతప్పి కిందపడిపోయాడు. ఈ ఘటనలో ఆయనకు మెడ గాయమయ్యింది, అయితే అదృష్టవశాత్తు ప్రాణానికి ముప్పు రాలేదు.ఇలాంటివి భవిష్యత్తులో జరగకుండా తగిన చర్యలు పోలీసు అధికారులు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ఊరు వాడలలో తెలుగుదేశం 44వ,ఆవిర్భావ దినోత్సవం

తెలుగుదేశం పార్టీ అంటే ప్రజల గుండెచప్పుడు అంటున్న తెలుగుదేశం కార్యకర్తలు.



**హుకుంపేట పెన్ పవర్ మార్చ్ 29.**అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ. 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సగర్వంగా ఆవిర్భావం సంబరాలు జరుపుకుందాం, వాడవాడల పసుపు జెండా ఎగరేద్దాం, అన్ని తెలుగువారి ఆత్మగౌరవాన్ని దిశా దిశాల చాటిన తెలుగుదేశం పార్టీ నాయకులకు అలుపెరుగని ప్రజాసేవ చేస్తున్న కార్యకర్తలకు మరియు ఆంధ్ర రాష్ట్ర తెలుగుదేశ ప్రజానీకానికి హృదయపూర్వక తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపారు రాజకీయాల్లో విలువలని కాపాడుతూ ప్రత్యార్థులపై కక్ష సాధింపులు కాకుండా కార్యకర్తల అభివృద్ధి కోసం పరితపించిన ఏకైక పార్టీ మనది అని నేను తెలుగు వాడిని నాది తెలుగుదేశం పార్టీ అని గౌరవంగా చాటుతూ అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న పార్టీ తెలుగుదేశం అని చాటీ చెప్పుతూ కార్యకర్తలకు హుకుంపేట మండల పార్టీ ప్రెసిడెంట్ పిలుపు ద్వారా పార్టీ జెండా ఎగరవేయడం జరిగింది అని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మరియు కార్యకర్తలు అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో శతక బొంజు బాబు, కొర్ర తులసిరావు, పాడి బాలన్న, అరకు నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు సిరగం సూర్యకాంతం,త్రినాథ్, పటేబోయిని.శంకర్ నాయుడు, వంతల కోటేశ్వరరావు, జన్ని.వెంకటరమణ, బాలు, కొండలరావు కార్యకర్తలు పాల్గొన్నారు

## నేడు ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక

-జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడి.



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, శ్రీకాకుళం. మార్చి,29 :** నేడు (సోమవారం ) ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ (భూ సమస్యల పై)జిల్లా పరిషత్ లో నిర్వహించ బడుతుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడించారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నేరుగా పై కార్యక్రమంలో లేదా ఆన్లైన్ లో వీవవనెశీఝఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ (మీ కోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని పేర్కొన్నారు. భూ సమస్యల పై రెవెన్యూ క్లినిక్ ఏర్పాటు చేయడమైనదని, ఈ అవకాశాన్ని అర్జీలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అర్జీ దారులు అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం గూర్చి తెలుసుకోవాలంటే 1100 (డబల్ వన్ డబల్ జీరో)కి నేరుగా కాల్ చేయవచ్చుని వివరించారు. అర్జీదారులు గమనించి నేడు నిర్వహించే ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## 44 వ టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**గాజువాక :పెన్ పవర్ ,మార్చి 29** జీవీఎంసీ 66 వార్డులో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు స్థాపించిన పార్టీ 44 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంలో కణితి రోడ్లో పార్టీ జెండాను ఆవిష్కరించారు . పేదల కొరకు, తెలుగువారి ఆత్మగౌరవం కొరకు, స్థాపించిన పార్టీ నేటికీ కూడా ప్రజలకు భరోసా, ప్రాంతాలు,అభివృద్ధి యువతకి, భవిష్యత్తు అన్ని కలగలిపి కూటమి నాయకత్వం నాయకత్వంలో రాష్ట్రాన్ని పరుగులు పెట్టిస్తున్న నారా చంద్రబాబునాయుడు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు . గాజువాక శాసనసభ్యుడు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆదేశాలతో జరిగిన ఈ కార్యక్రమం లో పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు . గాజువాక ప్రాంతం నుంచి పార్టీ మీద, అభిమానంతో మైనార్టీ సోదరులు , కైలాష్ నగర్ నుండి పార్టీ పెద్దలు విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాం అన్నారు . వార్డు నాయకత్వం నిరంతరం పార్టీ మీద అభిమానంతో పల్లా మీద నమ్మకంతో ప్రజలకి అందుబాటులో ఉంటూ వార్డు అభివృద్ధికి , 66 వార్డ్ అభివృద్ధి కి సహకరిస్తున్న శ్రేయోభిలాషులందరికీ మహిళా సోదరీమణులందరికీ వార్డ్ అధ్యక్షుడు గోమాడ వాసు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .

## బీటీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన సర్పంచ్

1. 87 కోట్ల రూపాయలు పీఎం జన్మన్ నిధులతో ఒకటి 1.35 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణం.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మార్చి 29.**అల్లూరి జిల్లా, ముంచంగిపుట్టు మండలం లక్ష్మీపురం పంచాయితీ, మెట్టగూడ గ్రామంలో పీఎం జన్ మన్ నిధులు 1.87 కోట్ల రూపాయలతో 1.35 కిలోమీటర్లు బీటీ రోడ్డు నిర్మాణానికి పనులు సర్పంచ్ కొర్రా త్రినాథ్, ఎంపీటీసీ వి సాధురాం ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. తుమిడిపుట్టు పీఎం జన్ మన్ రోడ్డు నుండి మెట్టగూడ గ్రామం వరకు బీటి రోడ్డు నిర్మాణంతో రహదారి సమస్య తీరుతుందన్నారు. రహదారి సమస్యలపై గతంలో పలుమార్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు వినతి పత్రం అందజేయడం జరిగిందని, రోడ్డు నిర్మాణానికి చేసిన పోరాట ఫలితమే నేడు రోడ్డు సమస్య పరిష్కారం అవుతుందనీ, సమస్య పరిష్కారం కావడం సంతోషంగా ఉందనీ అన్నారు. రహదారి నిర్మాణానికి సహకరించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎ.సత్యం, వార్డు సభ్యులు ఎ.అనంతరం, పిసా సభ్యుడు వి నీలకంఠం, గ్రామస్థులు బి.గోపాల్, జి.బుద్దు, రాజన్న, సీతారాం, సిబో తదితరులు పాల్గొన్నారు.

## 65 వార్డ్ లో టిడిపి 44 ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

-పార్టీకి సేవ చేస్తున్న వారిని సత్కరించిన వార్డ్ అధ్యక్షుడు వాసు, ,కార్పొరేటర్ పాత్రుడు





**గాజువాక: పెన్ పవర్ ,మార్చి 29** తెలుగు దేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జీవీఎంసీ 65 వ వార్డు,బీసీ రోడ్డు కాకతీయ కూడలిలో ఘనంగా నిర్వహించారు.వార్డు తెదేపా అధ్యక్షుడు రట్టి వాసు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు పాల్గొన్నారు. పార్టీ జెండాను ఆవిష్కరించి, మహానేత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.పేదలకు వస్త్రాలు,పళ్ళు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పార్టీకి విశేష కృషి చేస్తున్న పలువురుని ఘనంగా సన్మానించారు.అనంతరం మాట్లాడుతూ నాడు తెలుగుజాతి ఆత్మ గౌరవాన్ని ప్రపంచాలకు చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని .ఆయన ఆశయాలను పాటిస్తూ నేడు చంద్రబాబు,లోకేష్ లు పార్టీని ప్రగతి దిశగా నడిపిస్తున్నారని కొనియాడారు.కార్యక్రమంలో నాయకులు జగదీష్,మహిళా అధ్యక్ష,కార్యదర్శులు కోరుకొండ మంగ,కోట్ని శ్రీలక్ష్మి, విశాఖ జిల్లా నాయకురాలు రట్టి జయమ్మ. వార్డ్ ఎల్లమ సంఘం అధ్యక్షులు నక్క భాస్కర్ రావు. వార్డ్ ఆర్గనైజర్ సెక్రెటరీ రేఖ రోషన్. సీనియర్ నాయకురాలు సుగుణ, వార్డ్ బీసీ సెల్ అధ్యక్షుడు ముర్రి కోటి,చిన్నా, కనకాల త్రినాథ్. బాబులు. పెమ్మి పద్మ. గోకిన జయ. సంధ్య. రాధా. కార్యకర్తలు అభిమానులు వార్డ్ వివిధ అనుబంధ సంస్థలు తదితరులు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ముర్రాటలు వేసి వేప చెట్టులను కాపాడుకోవాలి





- వేప చెట్లను పరిరక్షణకు పరిరక్షణకు కృషి చేయాలి
- దాట్ల సుబ్రహ్మణ్య వర్మ, జిల్లా అధ్యక్షులు, గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం

**విశాఖ మార్చి 29(పెన్ పవర్)** ముుర్రాటలు వేసి వేప చెట్టులను కాపాడుకోవాలని గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు దాట్ల సుబ్రహ్మణ్య వర్మ పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం సింహాచలం గోశాల వద్ద ఉన్న వేప చెట్లను పరిశీలించిన అనంతరం ఆయన శబల భోజనాల పండుగ నిర్వహించే ప్రదేశంలో కలిసిన విలేకరులతో మాట్లాడారు. గడిచిన ఆరు సంవత్సరాలుగా వేసవి కాలంలో వేప చెట్లు ఎండి పోవడం జరుగుతుంది అన్నారు. ఇది ఒక రకమైన వైరస్ వల్ల వస్తుంది అని వివరించారు. ఈ ఎండు తెగులు నివారణకు ప్రతి ఒక్కరూ బిందెల్లొ పసుపు నీళ్ళు కలిపి ముుర్రాట తయారు చేసి చెట్టు మొదట్లో వెయ్యాలి అని కోరారు. వేప చెట్ల పరిరక్షణకు పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సంకల్ప కళా గ్రామం వ్యవస్థాపకులు ఆకుల చలపతి రావు, జనరేషన్ యువ వ్యవస్థాపకులు నరేష్ కుమార్, తులసి నేచురల్స్ సత్యనారాయణ, వశిష్ట ఆశ్రమం ప్రతినిధి వంశీ ప్రియ, గోమాతృ ఆర్గానిక్ ప్రతినిధి బివిఆర్ రాజు, నేచురల్ ఫార్మర్ శ్రీ నాథ్, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం తదితరులు పాల్గొని మాట్లాడారు.

# హంసబంధలో నీటి సమస్య పరిష్కారం

- సమస్య పరిష్కరించిన సర్పంచ్ ఎంపీటీసీలు గ్రామస్తులు కృతజ్ఞతలు.
- బరడ పంచాయతీ సర్పంచ్ సీసా పార్వతి, ఎంపీటీసీ కోడా నబ్బో.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మార్చి 29.** మండలంలో గల బరడ పంచాయతీ, హంసబంధ గ్రామంలో మంచినీటి ట్యాంక్ ఏర్పాటు చేసి మంచి నీటిని సరఫరా చేసినట్లు సర్పంచ్ సీసా పార్వతి, ఎంపీటీసీ కోడా నబ్బో తెలిపారు. ఈ సందర్భంగా వారు ఆదివారం మాట్లాడుతూ.. గ్రామంలో తీవ్ర నీటి ఎద్దడి ఉందని, నీటి సమస్య పరిష్కారం కొరకు గ్రామస్తులు తమ దృష్టికి తీసుకురావడంతో 15వ ఆర్థిక సంఘం నిధులు 4.99 లక్షలతో నీటి సౌకర్యం కల్పించామన్నారు. గ్రామంలో 5 వేల లీటర్ల నీటి ట్యాంక్ ఏర్పాటు చేసి వీధి వీధిన పైపులు, ట్యాప్ లు పెట్టి, మోటార్ ద్వారా నీటిని సరఫరా చేశామన్నారు. నీటి సౌకర్యం కల్పించిన సర్పంచ్ ఎంపీటీసీలకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసా బాలరాజు, కోడా విక్రమ్, కిల్లో విశ్వనాథ్, వంతాల నీలకంఠం, కొర్ర మోహన్రావు, మఠం శుక్ర, కిల్లో రంభ, గొల్లోరి బబ్ దేవి, హరి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీకగా తెలుగుదేశం పార్టీ

- పాడేరులో ఘనంగా 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- తెలుగుదేశం పార్టీ పేదల పార్టీ,
- ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళులు, సీనియర్ నాయకుల సన్మానం





**స్టాప్ రిపోర్టర్,పాడేరు,పెన్ పవర్, మార్చి 29:** తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీకగా తెలుగుదేశం పార్టీ నిలిచినదని పాడేరు మాజీ ఎమ్మెల్యే, పార్టీ ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి పేర్కొన్నారు. ఆమె ఆధ్వర్యంలో ఆదివారం పాడేరులో 44వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. వేడుకల ప్రారంభంలో గిడ్డి ఈశ్వరి తన క్యాంపు కార్యాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. తరువాత ఎన్టీఆర్ సర్కిల్ వద్ద పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సీనియర్ కార్యకర్తలను ఘనంగా సన్మానించారు. గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ, "తెలుగుదేశం పార్టీ ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారి ఖ్యాతిని చాటి చెప్పేలా నిలిచింది. నందమూరి తారక రామారావు గొప్ప సంకల్పంతో పార్టీని స్థాపించారు. అట్టడుగున ఉన్న పేదవారికి కూడా సంక్షేమ ఫలాలు అందాలనే లక్ష్యంతో పార్టీ పనిచేస్తోంది. నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ నాయకత్వంలో పార్టీ ప్రజాసేవకు అంకితం అవుతూ ముందుకు సాగుతోంది" అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సైబరాబాద్ నిర్మాణం, హైటెక్ పరిశ్రమ అభివృద్ధి, 'విజన్ 2020' పథకాలు అనుసరించి పేదలకు, యువతకు ఉపకారం చేయడం తెలుగుదేశం పార్టీ కృషి ఫలితమని. తెలంగాణ విడిపోవడం తర్వాత నవ్యాంధ్ర నిర్మాణంలో, తెలుగు వారి ఆత్మగౌరవాన్ని కాపాడడంలో కూడా పార్టీ కీలక పాత్ర పోషించిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రధానకార్యకర్తగా ఉన్నారని ఆమె పేర్కొన్నారు. గిడ్డి ఈశ్వరి రాబోయే స్థానిక, సార్వత్రిక ఎన్నికల్లో పాడేరులో పసుపు జెండాను ఎగరవేయబోతున్నట్టు తెలిపారు. జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ, అన్నదాత సుఖీభవ, స్త్రీ శక్తి వంటి పథకాలు పేదలకు అందించడం ద్వారా ప్రజలు తెలుగుదేశం పార్టీకి మరింత మద్దతు తెలుపుతారని ఆశించారు.

# రెండు బైకులు ఢీ ఓ వ్యక్తికి తీవ్ర గాయాలు



**గూడెం కొత్త వీధి, పెన్ పవర్, మార్చి 29:** సీలేరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం మధ్యాహ్నం ఎదురుగా వస్తున్న రెండు బైకులు ఢీకొని ఓ వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. సీలేరు గ్రామానికి చెందిన మండి. శివ, ఇద్దరు ఇతరులు సీలేరు నుంచి చిత్ర కొండకు వెళ్తుండగా, అదే సమయంలో హైదరాబాద్‌కు చెందిన నాలుగు బైకులు తో పూరి నుండి యువకులు వస్తుండగా సీలేరు సమీపం ఐస్ గడ్డ వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఎదురుగా ఢీ అయ్యాయి. ఈ ఘటనలో మండి. శివ మరియు మరో బైక్‌లో ఉన్న వ్యక్తులకు గాయాలు అయ్యాయి. స్థానికులు వారిని ఆటోలో సీలేరు ఆసుపత్రికి తరలించారు. వ్యక్తుల్లో ఒకరి కుడి కాలు విరిగిపోయిన కారణంగా మెరుగైన వైద్యం కోసం చింతపల్లి ఆసుపత్రికి తరలించారు. సీలేరు ఎస్ఐ యాసీన్ సంఘటనా స్థలానికి వెళ్లి వివరాలు సేకరించి కేసు నమోదు చేశారు. హైదరాబాద్ నుండి వచ్చిన వ్యక్తులు హెల్మెట్‌లో ఉన్న కెమెరాల రికార్డులను పరిశీలిస్తుండటంతో, ఘటనకు సంబంధించిన వీడియో ఆధారాలను కూడా సేకరిస్తున్నారు

# తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం ఏర్పడిన పార్టీ టిడిపి





**కూర్మన్న పాలెం : పెన్ పవర్ ,మార్చి 29** నందమూరి తారక రామారావు స్థాపించినటువంటి తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు 85వ వార్డులో తెలుగుదేశం పార్టీ అధ్యక్షు కర్రి దశేంద్ర ఆధ్వర్యంలో పెదమడక మినీ జగదాంబ ఎన్టీఆర్ విగ్రహానికి హైవే లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేశారు . తెలుగుదేశం పార్టీ సీనియర్లకు పార్టీ గెలుపు కోసం కష్టించి పనిచేసినటువంటి నాయకులకు సన్మానించారు . దశేంద్ర మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవానికి పార్టీ స్థాపించడం జరిగిందని, దీనినే సమర్థవంతంగా నారా చంద్రబాబు నాయుడు ,లోకేష్ బాబు , నడిపిస్తున్నారని, దీనినే స్ఫూర్తిగా ప్రతీ కార్యకర్త తీసుకొని ప్రజలకు సేవలు అందించాలని తెలియజేశారు. పార్టీ కోసం కష్టించి నిజాయితీగా పనిచేసిన వారికి పార్టీ గుర్తిస్తాదని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయాతం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కరణం సత్యారావు గారు, ఇల్లపు ప్రసాద్, నెల్లి శ్రీనివాసరావు గారు, డొక్కా రమేష్ , గంతకోరు అప్పారావు, బలిరెడ్డి సత్యనారాయణ, గుర్రం నూకరాజు, కర్రి అప్పలరాజు,విందుల రాజు, కొర్రాయి నాగార్జున,మాడిశ వెంకటరావు, శీరంశెట్టి బాబ్జి, కత్తి ముత్యాలు, మొల్లి కోటేశ్వరరావు,కడవల రమణ, గొల్లవిల్లి నూకరాజు, గజ్జల నూకరాజు,కత్తి తిలక్ ,గుదే శంకర్, అండి బోయిన మంగరాజు,ఉమామహేశ్వరరావు, ఛందు రమేష్, వడ్డాది శ్రీనివాసరావు, పలక అచ్యుత్, దొప్ప చిన వెంకటరమణ, ఇల్లపు ఈశ్వరరావు, విందుల రాము,పూడి సత్యారావు, తలారి శ్రీనివాసరావు, సర్వశుద్ధి అప్పారావు,అలమండ శ్రీను, వంకర రాము, కొయ్య సింహాద్రి, ఎదూరి కుమార్, శీరందాసు చెల్లారావు, సంద్రపాటి జోగారావు, అమర పిన్ని త్రినాథ్, పలక రాము, బొబ్బరి శ్రీనివాసరావు, గెద్దాడ అప్పలరాజు, మహిళ నాయకురాలు గంతకోరు సత్యవతి, రావాడ శిరీష, గోపిశెట్టి పద్మ,తదితరులు పాల్గొన్నారు.

# 35వ వార్డులో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ






**విశాఖ దక్షిణ29(పెన్ పవర్)** 35వ వార్డులో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. వార్డ్ అధ్యక్షుడు, స్టేట్ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ బుచ్చ రాము రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.

ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గ ఇన్చార్జ్, రాష్ట్ర ఎన్టీఆర్ వైద్య సేవ చైర్మన్ సీతంరాజు సుధాకర్ హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభంలో పండ వీధి ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో సీతంరాజు సుధాకర్ మాట్లాడుతూ 1982లో నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ ప్రజల ఆశయాలకు ప్రతీకగా నిలిచిందని పేర్కొన్నారు. "సమాజమే దేవాలయం ప్రజలే నా దేవుళ్లు" అనే నినాదంతో కేవలం 11 నెలల్లోనే కాంగ్రెస్ పార్టీని అధికారంలో నుంచి దించి చరిత్ర సృష్టించిన నాయకుడు ఎన్టీఆర్ అని గుర్తుచేశారు. అలాంటి మహనీయుడు స్థాపించిన పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొనడం తనకు గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు.

అనంతరం బుచ్చ రాము రెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ ప్రారంభించిన సంక్షేమంఅభివృద్ధి లక్ష్యాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కొనసాగిస్తూ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని చెప్పారు. ఆయన నాయకత్వంలో పని చేయడం గర్వంగా ఉందని పేర్కొన్నారు.

కార్యక్రమంలో సీతంరాజు సుధాకర్, మాజీ కార్పొరేటర్ విల్లూరి భాస్కర్ రావు, చిన్న రహమాన్, క్లస్టర్ మున్నం బాలాజీ చేతుల మీదుగా వార్డులోని సీనియర్ నాయకులను సాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సుమారు 200 మంది మహిళలకు పండ్లు, సాలువాలు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో వార్డ్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు, కో-కన్వీనర్లు, యూనిట్ సభ్యులు, మహిళా కమిటీ, బీసీ సెల్, యువత కమిటీ, సోషల్ మీడియా కమిటీ, ఎస్సీ సెల్ సభ్యులు, పండ వీధి గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నైట్ ఫుడ్ కోర్ట్ వ్యాపారుల ఆవేదనపై వాసుపల్లి ఆగ్రహం

**హామీలు నిలబెట్టుకోకపోతే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరిక**



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 29 :** నగరంలోని సెంట్రల్ పార్క్ వద్ద ఉన్న నైట్ ఫుడ్ కోర్ట్‌ను తొలగించి ఆరు నెలలు గడిచినా, ప్రభు త్వం ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం పట్ల మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద చిరు వ్యాపారుల జీవనాధారాన్ని కోల్పోయేలా చేసిన చర్యలను ఆయన ఖండించారు. నైట్ ఫుడ్ కోర్ట్ వ్యాపారులు చేపట్టిన రిలే నిరాహార దీక్షకు హాజరై వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ, పండగల ముందు షాపులు తొలగించి వ్యాపారులను ఆర్థికంగా దెబ్బతీసిన ప్రభుత్వం, తరువాత ఇచ్చిన భరోసాను నిలబె ట్టుకోలేదని విమర్శించారు. ఇప్పటికే ముగ్గురు వ్యాపారులు మృతిచెందిన విషయం దురదృష్ట కరమని, వారి కుటుంబాల పరిస్థితికి ప్రభుత్వం బాధ్యత వహించాలని అన్నారు. 2016 నుంచి వ్యాపారం చేస్తున్న వారికి ముద్ర లోన్లు కూడా ఇచ్చారని గుర్తుచేశారు. ప్రస్తుతం ఆదాయం లేకుండా ఉన్న వారు ఆ రుణాలను ఎలా చెల్లిస్తారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వెండర్ కార్డులు, కంటైనర్లు ఇస్తామని చెప్పి అమలు చేయకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. ఆరు నెలలుగా ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్న వ్యాపారు లు కుటుంబాలను ఎలా పోషించాలో తెలియని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హాకర్ కార్డులు ఉన్న వారికి సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం ప్రత్యేక హాకర్ జోన్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నైట్ ఫుడ్ కోర్ట్ వ్యాపా రులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, లేదంటే వైఎస్ఆర్సిపి అండగా నిలిచి ఉద్యమాన్ని మరింత తీవ్రం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ జాన్ వెస్లీ, వార్డు అధ్యక్షుడు బాపు ఆనం ద్, త్రినాథ్, ధోని, నాగరాజు, సాయి, మోహన్, పల్ల శ్రీను, అప్పారావు, శంకర్ రావు, నాయుడు తదితరులతో పాటు దీక్షలో పాల్గొంటున్న అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీకాంత్, భోగ్గ శ్యామ్, సుధా మరియు పలువురు చిరు వ్యాపారులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com